


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 129 | కర్నూలు | గురువారం జూన్ 05, 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## విధ్వంస పాలనపై ప్రజలు గెలిచిన రోజు

### అరాచక పాలనపై ప్రజల విజయానికి ఏడాది
### ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ వెల్లడి



అమరావతి,జూన్4(శ్రీచక్ర) 2024 అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించి.. కూటమి ప్రభుత్వం పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ప్రజాస్వామ్యం గెలిచిన రోజు అని పేర్కొన్నారు. సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున విధ్వంసపాలనపై ప్రజలు గెలిచారన్నారు. అరాచక, కక్షపూరిత పాలనపై ప్రజా ఆకాంక్షలు ఘన విజయం సాధించాయని.. ఈ గెలుపు ఐదు కోట్ల ప్రజల గెలుపు అని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యం గెలిచిన రోజు. సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున విధ్వంసపాలనపై ప్రజలు గెలిచారు. అరాచక, కక్షపూరిత పాలనపై ప్రజా ఆకాంక్షలు ఘన విజయం సాధించాయి. ఈ గెలుపు ఐదు కోట్ల ప్రజల గెలుపు. ప్రజా తీర్పు మా కూటమి బాధ్యతను మరింత పెంచింది. చంద్రబాబు గారి పాలనానుభవం, పవనన్న ఆశయానికి మోదీ గారి ఆశీస్సులు పుష్కలంగా లభించడంతో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం ప్రారంభమైంది. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ఐదు కోట్ల ప్రజలకు కృతజ్ఞతలు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ఇదే స్ఫూర్తితో మాకు అండగా నిలుస్తారని కోరుతున్నాను. ప్రజా తీర్పుదినం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు' అని మంత్రి నారా లోకేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

## నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు

### నేరం చేసి మళ్ళీ ప్రభుత్వంపైనే నిందలు
### జగన్‌లా కక్షసాధింపు రాజకీయాలు సరికాదు
### జగన్ తప్పులు రుజువైతే చట్టప్రకరం చర్యలు
### కేబినేట్ భేటీలో మంత్రులతో సిఎం చంద్రబాబు

అమరావతి,జూన్4(శ్రీచక్ర) ఒకప్పుడు నేరస్థుల్ని రాజకియ నాయకులు కలవాలంటేనే భయపడేవారన్న చంద్రబాబు.. ఇప్పుడు నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నేరస్థులకు తాము అండగా ఉన్నామని ప్రజలకు సందేశమిస్తూ రాజకీయాల్ని ఎటు తీసుకుపోతున్నారో అర్థం కావట్లేదని దుయ్యబట్టారు. తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. ఈ మేరకు కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తనను జైల్లో పెట్టారని.. జగన్‌ను కూడా జైలులో పెడతామంటే ఎలా కుదురుతుంది.. అది కరెక్ట్ కాదు కదా' అని మంత్రులతో సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా.. 'జగన్ తప్పు చేశాడు కదా? మనం ఎందుకు చర్యలు తీసుకోకూడదని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రశ్నించగా.. 'అతను తప్పులు చేసినట్లు రుజువులు ఉంటే చట్టానికి దొరికితే మనం చర్యలు తీసుకోవాలి. మంత్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇది వరకు నేరస్థులు ప్రభుత్వానికి బయపడి వెళ్ళిపోయేవారని.. ఇప్పుడు మనం నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నేరం చేసి మళ్ళీ ప్రభుత్వంపైనే నిందలు వేసే పరిస్థితి నేడు నెలకొందని తెలిపారు. గంజాయ్ బ్యాచ్ నేరాలు చేసిందని.. తప్పులు



చేసి.. తిరిగి ప్రభుత్వంపైనే నెడుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా సీఎంకు మంత్రులు అభినందలు తెలిపారు. కూటమిలోని పక్షాల మధ్య సమన్వయం బాగా ఉందని సీఎం అన్నారు. పీ4కు సంబంధించి ప్రతి జిల్లాలో ఒక కార్యాలయం ఏర్పాటు- చేయాలన్నారు. నియోజకవర్గం వరకు వెళ్ళాలని మంత్రులకు సూచించారు. విజయ మాల్య లాంటి వాళ్ళు డబ్బులు తిని వెళ్ళిపోయారని.. రాజకీయ ముసుగులో ఉండి జగన్ నేరాలు చేస్తున్నారని విమర్శించారు. నేరస్థులను కూడా ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. జగన్, మిథున్ రెడ్డి ఇద్దరిలో ఎవరు ముందు జైలుకు వెళ్తారనే అంశంపై వైసీపీలో చర్చ జరుగుతోందని అన్నారు. తప్పులు చేసిన వారు ఎవరు కూడా తప్పించుకోకూడదని స్పష్టం చేశారు. చట్టం, న్యాయ ప్రకారం వెళ్ళాలని సీఎం తెలిపారు. నేరస్థుడు నేరం చేసి బయటకు వెళ్లిన తరువాత అతను ఏం చేస్తున్నాడనేది తెలుసుకోవాలన్నారు. ఆ సిస్టం వెంటనే అమలు చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయని మంత్రులతో సీఎం చంద్రబాబు అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో తప్పులు చేసిన పెద్దలు ఇంకా బయటే తిరగటం సబబు కాదని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. ఏ తప్పు చేయకుండానే తెలుగుదేశం నాయకుల్ని గత ప్రభుత్వంలో జైలుకు పంపారని మంత్రి సంధ్యారాణి గుర్తు చేశారు. మనల్ని అన్యాయంగా వేధించారని మనమూ వేధించటం సరికాదన్న చంద్రబాబు.. గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై పారదర్శకంగా విచారణ జరుపుతామన్నారు. నేరం రుజువైతే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. రాజకీయ కక్ష సాధింపులు మన ధోరణి కాదని.. ఈ తేడాను ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు.

## ఏడాది పాలనలో అంతా బాగానే పనిచేశారు

ప్రజా సమస్యలపరిష్కారమే ఎజెండగా ముందుకు సాగాలి
పోలవరం -బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన
ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు కేంద్రం సానుకూలం
15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా
సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే ఆమోదం.
248మంది కానిస్టేబళ్ల ప్రమోషన్లకు ఓకే
పోలీసు అకాడమీకి అదనంగా 94.45 ఎకరాలు
వైఎస్సార్ కడప జిల్లాగా మార్పునకు ఆమోదం
కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి



అమరావతి,జూన్4(శ్రీచక్ర) ఏడాది పరిపాలన అంతా బాగుందని, మంత్రులు మరింత సమర్థంగా పనిచేయాలని సిఎం చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రజాసమస్యల పరిష్కారమే అజెండా కావాలని పిలుపునిచ్చారు. మరింత దూకుడు పెంచి ప్రజల్లో మమేకం కావాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. పోలవరం -బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తోందని, ప్రాజెక్టుకు నిధుల సమీకరణ జరుగుతోందని సీఎం తెలిపారు. ఈ ఏడాది మంత్రులు బాగా పనిచేశారని.. ఇంకా కష్టపడాలని.. ఈ ఏడాది ఏం చేశారనేది ఒకసారి సమీక్ష చేసుకోవాలని సూచించారు. రాబోయే ఏడాదికి ప్లాన్ చేసుకోవాలన్నారు. ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన కేబినెట్ సమావేశంలో.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు మంత్రులందరం అభినందనలు తెలిపామని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత.. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు పార్థసారథి వివరించారు.. సంక్షేమ కార్యక్రమాలు బాగా చేశామని, కానీ ఏం చేసినా జనాన్ని ఎంపవర్ చేయాలని మంత్రులకు సిఎం తెలిపారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్టలకు కేంద్రం సాయం చేస్తుందన్నారు. కేంద్రం సానుకూలంగా స్పందిస్తోందని.. ఆలస్యం అయితే ప్రతీ ఏడాది వ్యయం పెరుగుతుందని అన్నారు. నిధుల సమీకరణ కూడా జరుగు తోందన్నారు. పోలవరం, బనకచర్లకు కేంద్రం, రాష్ట్రం, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు, హైబ్రిడ్ అన్యూటీ మోడల్లో కూడా నిధులు వస్తాయని అన్నారు. నదుల అనుసంధానంపై కేంద్రం సానుకూలంగా ఉందంటూ సీఎం సంతోషం వ్యక్తం చేశారు. పోలవరం, బనకచర్లను చేపట్టి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలన్నారు. క్వాంటం వ్యాలీని చేయాలని.. 2026 జనవరికి కార్యరూపం తీసుకురావాలని వెల్లడించారు. క్వాంటం వ్యాలీ బిల్డింగ్ డిజైన్స్‌ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు పంపించాలని అధికారులకు సీఎం ఆదేశించారు. కేబినెట్‌లో యువగళం గురించి మంత్రి లోకేష్ ప్రస్తావిస్తూ.. యువగళం ప్రభుత్వానికి బ్రేక్ త్రూ అని వ్యాఖ్యానించారు. అధికారంలోకి రావడానికి, అధికారాన్ని అనుభవించడానికి యువగళం పాత్ర కూడా ఉందని సీఎం అన్నారు. గత ఏడాది ఇదే రోజు మనం ఊహించని విజయం లభించిందన్నారు. ప్రజలు ఆశయాలకు, అంచనాలకు అనుగుణంగా పని చేయాలని ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఈ నెల 15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా నిర్వహించాలని తెలిపారు. టూరిజం మంత్రి వెళ్లి సెలబ్రెటీలను ఆహ్వానించాలని.. తాను కూడా కొంత మందికి ఫోన్లు చేసి చెబుతానని సీఎం అన్నారు. 1983లో మహానాడుకు షర్ట్‌లు పసుపునీళ్లలో ముంచుకుని అటెండ్ అయ్యారని.. అప్పటి నుంచి మహానాడు నిర్వహిస్తున్నారన్నారు. వాతావరణం బాగా సహకరించిందని.. ఇది వరకు సమ్మర్‌లో అల్లాడి పోయామన్నారు. కానీ ఇప్పుడు వాతావరణం మంచిగా సహకరించిందని అన్నారు. ఈ సారి మహానాడు బాగా జరిగింది... కార్యకర్తలు కూడా బాగా వచ్చారని కేబినెట్ సమావేశంలో తెలిపారు. ఇకపోతే సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు, రాయతీల కల్పనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రక్షితనీటి సరఫరాకు శ్రీకాకుళంలో రూ.5.75 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్‌కు ఆమోదం ఇచ్చింది. కుప్పంలో రూ.8.22 కోట్లు- వయబిలిటి గ్యాప్‌ఫండ్ విడుదలకు ఆమోదం అభించింది. సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే కేబినెట్ ఆమోదం. 1 ఫిబ్రవరి 2025 నాటికి అర్హులైన 17 మంది యావజ్జీవ ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు (మిగతా 8లో )

## పవన్ కళ్యాణ్‌కు యువగళం పాదయాత్ర పుస్తకం

### నాటి రాక్షస పాలన కళ్లకు కట్టిందన్న డిప్యూటి సిఎం



అమరావతి,జూన్4(శ్రీచక్ర) : యువగళం' పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని డిప్యూటీ-సీఎం పవన్‌కల్యాణ్‌కు మంత్రి నారా లోకేశ్ అందజేశారు. క్యాబినెట్ భేటీకి హాజరయ్యేందుకు సచివాలయానికి వచ్చిన పవన్‌ను లోకేశ్ కలిసి అందించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృతమైందన్నారు. నాటి అనుభవాలను కళ్లకు కట్టినట్లుగా పుస్తకరూపంలోకి తేవడంపై లోకేశ్‌ను ప్రశంసించారు. అరాచక పాలన అంతమై నేటికి ఏడాది పూర్తయిందని.. గత ప్రభుత్వ పీడకలను ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదన్నారు. పాదయాత్ర నాటి అనుభవాలను పవన్‌తో లోకేశ్ పంచుకున్నారు. రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన యువగళం పాదయాత్రపై పుస్తకాన్ని (రూపొందించారు. జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా యువగళం అంటూ యువగళం పుస్తకంపై పవన్ ప్రశంసలు కురిపించారు. అలాగే ఇతర మంత్రులకు కూడా మంత్రి లోకేష్ యువగళం పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృతం అయ్యిందన్నారు. నాటి అనుభవాలను కళ్ళకి కట్టినట్లు-గా పుస్తక రూపంలో తేవడంపై లోకేష్‌ను ప్రశంసించారు.



## ఆపరేషన్ సిందూర్ రాత్రి మెలకువతో ప్రధాని

### ప్రతి నిముషం దాడులపై ఆరా తీసారు
### మీడియాకు వెలడించిన మంత్రి జితేంద్రసింగ్

న్యూఢిల్లీ,జూన్4(శ్రీచక్ర) పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సందర్భంలో ఆ రోజు రాత్రి ప్రధాని మోడీ నిముషనిముషానికి వివరాలు తెలుసుకుంటూ గడిపారని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ వెల్లడించారు. అర్ధరాత్రి సమయంలో చేపట్టిన ఈ ఆపరేషన్‌ను ప్రధాని మోదీ ఎలా పర్యవేక్షించారనే విషయాన్ని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తాజాగా వెల్లడించారు. ఇండియన్ ఆర్మీ మే 7వ తేదీ రాత్రి పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థలను ధ్వంసం చేసిందని తెలిపారు. ఆ సమయంలో ప్రధాని మోదీ ప్రతి నిమిషం.. ఎక్కడ ఏం జరిగింది. ఎలా జరిగిందనే విషయాలను పర్యవేక్షించారని చెప్పారు. ఈ ఆపరేషన్ సమయంలో ప్రధాని ఎటువంటి ఒత్తిడికి లోను కాలేదని మంత్రి స్పష్టం చేశారు. సాధారణంగానే ప్రధాని మోదీ.. ఎక్కువగా రాత్రి సమయాల్లోనే పని చేస్తుంటారని చెప్పుకొచ్చారు. అలాగే ఈ ఆపరేషన్ సిందూర్‌ను సైతం ఆయన రాత్రి సమయంలో పర్యవేక్షించారని తెలిపారు. బుధవారం న్యూఢిల్లీలో మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాన మంత్రి కార్యాలయం సహాయ మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. రక్షణ బలగాలకు ప్రధాని మోదీ పూర్తి స్వేచ్ఛను ఇచ్చారని గుర్తు చేశారు.

## ప్రజా విప్లవంలో కొట్టుకుపోయిన నియంత

### ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు
### ఏడాది పాలనపై చంద్రబాబు ట్వీట్

అమరావతి,జూన్4(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టుకుపోయిన రోజు అని, అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజన్నారు. ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజని అన్నారు. పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు అని సీఎం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటితో సరిగ్గా ఏడాది గడించింది. ఈ సందర్భంగా సీఎం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. జూన్ 4.. ప్రజా తీర్పు దినం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు. ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టు-కుపోయిన రోజు. అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు. సైకో పాలనకు అంతం పలికి.. ప్రతి పౌరుడూ స్వేచ్ఛ, ప్రశాంతత పొందిన రోజు. ఉద్యమంలా ఓట్లేసి తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన రోజు. ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజు. పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు' అని ఏపీ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతగా భావించి ప్రతి రోజూ పనిచేస్తున్నాం. ప్రజల ఆశలు, ఆకాంక్షల నెరవేర్చేందుకు ప్రజలు పెట్టు-కున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలనను గాడిన పెట్టి.. సంక్షేమాన్ని అందిస్తూ, అభివృద్ధి పట్టాలెక్కించాం. రాష్ట్ర దశ దిశను మార్చేందుకు ఇచ్చిన ఏకపక్ష తీర్పుకు ఏడాది పూర్తయిన సందర్భంగా నాటి విజయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రజలకు శిరసు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నాను. విధ్వంస పాలకులపై రాజీలేని పోరాటంతో కూటవి భారతీయ జనతా పార్టీల కార్యకర్తలకు, నాయకులకు అభినందనలు, ధన్యవాదాలు. జై ఆంధ్రప్రదేశ్.. జై జై ఆంధ్రప్రదేశ్' అని సీఎం రాసుకొచ్చారు.



# సంపాదకీయం


## అప్రమత్తతే శ్రీ రామరక్ష

దేశవ్యాప్తంగా మళ్లీ కరోనా కేసులు కనిపిస్తున్నాయి. దేశంలో 2910 యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్యశాఖాధికారులు వెల్లడించారు.దేశంలో అత్యధిక యాక్టివ్ కేసులు కేరళ (1,147), ఆ తరువాత స్థానాల్లో మహారాష్ట్ర, దిల్లీ ఉన్నట్లు తెలిపారు.మహారాష్ట్ర ప్రజారోగ్య శాఖ ప్రకారం, రాష్ట్రంలో ప్రస్తుతం 425 యాక్టివ్ కరోనా కేసులు ఉండగా, మే 19 నుంచి కరోనా కారణంగా 9 మంది చనిపోయారు.కరోనాతో గతంలో లక్షల సంఖ్యలో ప్రజలు మరణించారు. కరోనా ముప్పు నుంచి తప్పించుకోవడానికి దేశవ్యాప్తంగా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు టీకా తీసుకున్నారు.గతంలో అంటే, 2022 వరకు మనం తీసుకున్న టీకాలు ఇప్పుడు వ్యాపిస్తున్న కరోనా కొత్త వేరియంట్‌పై ప్రభావవంతంగా పనిచేస్తాయా?కొత్త వేరియంట్ కారణంగా కరోనా మళ్లీ విజృంభించే అవకాశం ఉందాప్రస్తుతం సింగపూర్, హాంకాంగ్‌లలో కూడా కరోనా కేసులు పెరుగుతున్నాయి. వీటిలో చాలా వరకు కరోనా జేఎన్.1 వేరియంట్ కేసులని పరీక్షల్లో తేలినట్లు ఎకనామిక్ టైమ్స్ పేర్కొంది.జేఎన్.1 వేరియంట్ కొత్తది కాదు. ఇది గతంలో వ్యాపించిన ఒమిక్రాన్‌కు సబ్ వేరియంట్.జేఎన్.1 వేరియంట్ గురించి తెలుసుకోవడానికి ప్రొఫెసర్ సంజయ్ రాయ్‌ని చందన్ జజ్వాడే కలిసి మాట్లాడారు. సంజయ్‌రాయ్ కోవాగ్జిన్ వ్యాక్సిన్ తయారీ మూడు దశల్లో పాల్గొన్న ప్రధాన పరిశోధకుడు. ఆయన దిల్లీలోని ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో ప్రొఫెసర్‌గా ఉన్నారు.''జేఎన్.1 వేరియంట్‌ను గుర్తించి ఏడాది గడిచింది. ఇది కొత్త వైరస్ కాదు. ఇది తీవ్రమవుతుందా? లేదా? అనే విషయంపై మా దగ్గర పూర్తి సమాచారం ఉంది. జేఎన్.1 వేరియంట్ గురించి భయపడాల్సిన అవసరం లేదు. ఇప్పటివరకు చూసిన దాని ప్రకారం ఇది మామూలు జలుబు తరహాలో తేలికపాటిది. అంతకంటే కంటే కూడా బలహీనమైనదిగా చెప్పొచ్చు'' అనిసంజయ్ రాయ్ వివరించారు.ఈ కొత్త వేరియంట్ పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయంపై మేం నిపుణులను సంప్రదించాం.''ఒమిక్రాన్ కంటే జేఎన్.1 తేలికపాటిది. అయితే, ఈ వేరియంట్ త్వరగా వ్యాపిస్తుంది. ఒక వ్యక్తికి ఈ ఇన్‌ఫెక్షన్ సోకితే అతని నుంచి చాలా త్వరగా ఇతరులకు వ్యాపిస్తుంది. కానీ, భయపడాల్సిన అవసరం లేదు. చిన్నపిల్లలు, వృద్ధులు, ఇప్పటికే ఇతర అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కచ్చితంగా జాగ్రత్తగా ఉండాలి. కరోనా లక్షణాలు కనిపించిన వారు ఇతరులకు దూరంగా ఉండాలి'' అని బీబీసీతో నాగ్‌పూర్ ప్రభుత్వ వైద్య కళాశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అవినాష్ గవాండే చెప్పారు. కరోనా సమయంలో మహారాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్‌లో అవినాష్ సభ్యుడు.రెండేళ్ల క్రితం కరోనా ప్రపంచవ్యాప్తంగా కలకలం సృష్టించింది. ఆ సమయంలో కరోనా నుంచి రక్షణ కోసం ప్రజలకు కోవాగ్జిన్, కోవిషీల్డ్ అనే రెండు రకాల టీకాలు విస్తృతంగా ఇచ్చారు. కొంతమంది స్పుత్నిక్ టీకాను కూడా తీసుకున్నారు.మరి రెండేళ్ల కిందట తీసుకున్న టీకా, ప్రస్తుత వేరియంట్‌కూ పనిచేస్తుందా?రెండు డోసుల వ్యాక్సిన్‌తో పాటు బూస్టర్ డోస్ తీసుకున్న వారికి కచ్చితంగా కొంత ప్రయోజనం ఉంటుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహారాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ అవినాష్ భోండ్వే అన్నారు.''టీకా వేయించుకున్నంత మాత్రానా కరోనా రాదు అని చెప్పలేం. కానీ, కరోనా సోకితే లక్షణాలు తేలికపాటివిగా ఉంటాయి. టీకా రెండు డోసులతో పాటు బూస్టర్ డోస్ తీసుకున్న వ్యక్తుల్లో రోగనిరోధక శక్తి చాలా కాలం పాటు ఉంటుంది. కేవలం ఒకే డోసు, లేదా రెండు డోసుల టీకా తీసుకున్న వారిలో రోగనిరోధక శక్తి తగ్గవచ్చు. కరోనా టీకాలతో కచ్చితంగా ప్రయోజనం ఉంటుంది'' అని ఆయన వివరించారు.గతంలో ఇచ్చిన టీకాలు, ప్రస్తుత వేరియంట్‌పై పనిచేయవని డాక్టర్ అవినాష్ గవాండే భావిస్తున్నారు.'ఏటా కరోనా టీకాలు వేయించుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందుకోసం ప్రతి ఏడాది కొత్త టీకాలను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే, ఇవే టీకాలు కొత్త వేరియంట్లపై పనిచేయవు.ఏడాది క్రితం ఇచ్చిన ఇన్‌ఫ్లూయెంజా టీకా, మరుసటి ఏడాదిఎలాగైతే పనికి రాదో కరోనా టీకాలు కూడా అంతే. కానీ, కొంతమందికి గతంలో తీసుకున్న టీకా ద్వారా కొంత రోగనిరోధక శక్తి ఉంటే అది ఈ వేరియంట్‌కు వ్యతిరేకంగా పోరాడటానికి సహాయపడుతుంది'' అని ఆయన వివరించారు.అయితే, పరిశోధనా ఖర్చు ఎక్కువగా ఉండటం కారణంగా కొత్త వ్యాక్సిన్‌ను రూపొందించడం సాధ్యం కాదని అవినాష్ భోండ్వే అంటున్నారు.''ఇన్‌ఫ్లూయెంజా వైరస్ పూర్తిగా పరివర్తన చెందుతుంది. కాబట్టి దానికి ఏటా కొత్త టీకా విడుదల చేస్తారు. కరోనాలో అందుకే, కరోనాకు గతంలో ఇచ్చిన టీకాలు కొంత ప్రయోజనం చేకూరుస్తాయి'' అని ఆయన అంటున్నారు.అయితే, మరింత శక్తిమంతమైన కరోనా వేరియంట్ పుట్టుకొస్తే ఈ రోగనిరోధక శక్తి కొనసాగుతుందా లేదా అనే సందేహాలను ఆయన లేవనెత్తారు.ఈ కొత్త వేరియంట్ వేగంగా వ్యాపిస్తోందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి కరోనా కొత్త వేవ్ వస్తుందా? అనే ప్రశ్న తలెత్తుతోంది.ఈసారి కొత్త వేవ్ వచ్చే అవకాశం తక్కువగా ఉందని డాక్టర్ అవినాష్ గవాండే అభిప్రాయపడ్డారు.

# మాట తప్పడం మోసం చేయటం చంద్రబాబు నైజం..

**-సూపర్ సిక్స్ అమలు అయ్యే వరకు పోరాటం ఆగదు:ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి**






మంత్రాలయం,జూన్ 4, (శ్రీచక్ర) : మాట తప్పడం మోసం చేయడం చంద్రబాబు నైజమని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు అయ్యే వరకు మా పోరాటం ఆగదని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు బుధవారం మంత్రాలయం లో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి వైస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ నేతలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో వెన్నుపోటు దినోత్సవం నిర్వహించారు. ముందుగా స్థానిక అబౌడీ హోటల్ వద్ద నుంచి రాఘవేంద్ర కూడలి వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కూడలిలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి మాట్లాడుతూ, వైస్సార్సీపీ అధికారంలో ఉన్నప్పుడు వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఒక్కడే చెప్పిన మాట ప్రకారం నవరత్నాలతో పాటు మరెన్నో మంచి పథకాలను ప్రజలకు అందించారన్నారు. కూటమి ప్రభుత్వం మూడు పార్టీలు కలిసి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేక పోతున్నారని మండిపడ్డారు. అప్పట్లో జగన్ మోహన్ రెడ్డి ఏడాది పాలనలో రైతులు, అక్క చెల్లెమ్మలు, అవ్వ తాత లు, వలంటీర్లు ఎంతో ఆనం దంగా ఉంటే చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలో మాత్రం రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడమే కాకుండా, వలంటీర్లు తొలగింపు, ఆరోగ్య శ్రీ పథకం నిర్వీర్యం చేయడం, విచారణ పేరుతో పెన్షన్లు తొలగింపు, తీరా చూస్తే ఎండీవోలను ఇంటికి పంపి రేషన్ కార్డు దారులకు అష్టకష్టాలు పెడుతున్నాడ న్నారు. సూపర్ సిక్స్ పథకాల తో 143 హామీలను తుంగలోకి తొక్కిన ఘనత చంద్రబాబు కే దక్కుతుందన్నారు. రైతులకు కేంద్రం ఇచ్చే 6 వేల రూపాయలు కాకుండా కూటమి అధికారంలోకి వస్తే 20 వేల రూపాయలు అదనంగా సాయం చేస్తామని ప్రకటించారు. బాబు ఏడాది పాలన పూర్తి అయ్యే సరికి రెండో ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నా నేపథ్యంలో ప్రతి రైతుకు రూ. 40 వేలు ప్రభుత్వం బాకీ పడిందని వెంటనే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారుల ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం లో భాగంగా 15 వేల రూపాయల చొప్పున తక్షణమే విడుదల చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి ఏడాది గడిచిన తర్వాత ఆరోగ్య శ్రీ, ఆరోగ్య ఆసరా కు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోవడం తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేసి పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేయాలని కోరారు. కర్నూలు జిల్లా లో 409 ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ జరిగేది. అయితే కూటమి ప్రభుత్వం 409 ఎండీయూ వాహనాలను రద్దు చేయడంతో 818 మంది, ఏపీ మొత్తం మీద 9260 మందిని నిరుద్యోగులు గా మార్చడమే కాకుండా వాళ్ల ఆర్థిక పరిస్థితి ని దెబ్బ తీయడం జరిగిందని వివరించారు. సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు నాయుడు పథకాలు అమలు చేయకపోవడమే కాకుండా ప్రజల నెత్తిన భారం పడెలా పాలన చేస్తున్నాడు. ప్రోటో కాల్ విషయం లో పోలీసు లు ఇన్ చార్జ్ లకు కాన్వయ్ తీసుకుని వెళ్తున్నారని ఎమ్మెల్యే గా నాకు ఇవ్వాల్సిన ప్రోటో కాల్ ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన మినీ మహానాడులో నా గురించి మాట్లాడిన వ్యక్తులు గతంలో చినాన్న, చినాన్న అని ఇప్పుడు నన్నే విమర్శిస్తున్నారని ఎవ్వరిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని నాయకులు, కార్యకర్తలు కూడా ఎవ్వరైన ఇబ్బంది పెడితే వారి పేర్లను రాసి పెట్టుకోండని మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాళ్ల అంతు చుద్దామని పేర్కొన్నారు. అనంతరం అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ గా వెళ్లి తహసీల్దార్ రవికి పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రం ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు భీమిరెడ్డి , కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి సర్పంచ్ భీమయ్య ,పెట్రోల్ బంకు శీనన్న,బొంబాయి శివ తోపాటునాలుగుమండలముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వాధీంద్ర తీర్థుల ఆరాధన

**-స్వర్ణ రథోత్సవం పై శ్రీ వాధీంద్ర తీర్థుల చిత్రపటం ఊరేగింపు**







మంత్రాలయం,జూన్ 4, (శ్రీ చక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో వాదీంద్ర తీర్థుల ఆరాధన వేడుకలు వైభవంగా జరిగాయి. బుధవారం పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు ఆధ్వర్యం లో, ఆరాధన వేడుకలు పుర స్కరిం చుకుని వాధీంద్ర తీర్థుల బృందావనానికి విశేష పంచామృతాభి, షేకం ,వివిధ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వాధీంద్ర తీర్థుల చిత్ర పటాన్ని స్వర్ణ రథం పై ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్తుల మధ్య ఘనంగా ఊరేగించారు. అంతకు ముందు రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు , తులసి అర్చన, ఉత్సవ రాయల పాద పూజ, కనక మహా పూజ, నిత్య నిర్మల్య అభిషేకం తదితర ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చారు. అనంతరం మూల రామ దేవతలకు విశేష అభిషేక పూజలు నిర్వహించి, దూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని , శ్రీ వాధీంద్ర తీర్థుల బృందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మఠం ఏఏఓ మాధవ శెట్టి, మేనేజర్లు ఎస్ కే శ్రీ నివాసరావు, వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, ద్వారపాలక అనంతాచార్, ప్రకాష్ స్వామి, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, కుర్డి జయతీర్థాచార్ తదితర మఠం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్ సరుకులు పంపిణీ సక్రమంగా జరగాలి


**వయోవృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



భీమవరం జూన్ 4, శ్రీ చక్ర.రేషన్ షాప్ డీలర్స్ ద్వారా జరుగుతున్న నిత్యవసర సరుకులు పంపిణీలో కార్డుదారులకి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారుబుధవారం జిల్లా కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు రేషన్ షాపులు ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేయువిధానం, రీ సర్వేలో మొదటి విడత పైలెట్ గ్రామాలు పురోగతి, కౌలు రైతు కార్డులు నమోదు, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ ఒకటో తేదీ నుండి పేద ప్రజలకు ప్రభుత్వం రేషన్ షాపులు డీలర్స్ ద్వారా జరుగుతున్న నిత్యవసర సరుకులు పంపిణీ విధానంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 65 సంవత్సరములు పైబడిన వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులకు మంచానికే పరితమైన వారికి, దివ్యాంగులకు సంబంధించిన నిత్యవసర సరుకులు వారి ఇంటి వద్దనే డీలర్ ద్వారా అందజేయాలన్నారు. ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున అన్ని రేషన్ షాపులు దగ్గర కార్డుదారుల సౌకర్యార్థం టెంట్లు, త్రాగునీరు, కూర్చునేందుకు కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్డుదారులకు ఆలస్యం కాకుండా త్వరితగతిన సరుకులు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మొదట విడత రీసర్వే పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న జిల్లాలో 20 గ్రామాలకు సంబంధించిన గణపవరం మండలం ముప్పర్తిపాడు, ఇరగవరం మండలం పొదలాడ, వీరవాసరం మండలం మెంటేపూడి, యలమంచిలి మండలం పెనుమర్రు గ్రామాలకు సంబంధించిన సర్వే పూర్తిచేసి 30 నోటిఫికేషన్ పూర్తి చేయటం జరిగినదని అన్నారు. మిగిలిన 16 గ్రామాలు వారంలోపు పూర్తి పూర్తిచేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.జిల్లాలో భూమి సాగు చేస్తున్న కౌలురైతుకి భూ యజమాని సిఫారసుతో కౌలు కార్డు ఇప్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తద్వారా ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలు కౌలు రైతుకు అందుతాయని అన్నారు. త్వరితగతిన గ్రామ సభలు నిర్వహించి కౌలు రైతులను గుర్తించి కౌలు రైతు కార్డులు మంజూరు చేయాలని తహాసిల్దారులను, మండల వ్యవసాయ అధికారులును, వీఆర్వోలను, గ్రామ వ్యవసాయ అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ సరోజ, ఏ.ఎస్.ఓ ఎం.రవిశంకర్, డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారి కె.శ్రీనివాస్, కలెక్టరేట్ ల్యాండ్ సూపరింటెండెంట్ సిహెచ్ రవికుమార్, డిటి ఎం.సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి భూదేవి చెన్నకేశవ స్వామి కళ్యాణం...

వెల్దుర్తి జూన్ 04 (శ్రీ చక్ర) : మండల పరిధిలోని ఎస్ పేరామల గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మి భూదేవి, చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం శనివారం పగలు 12 గంటల ఐదు నిమిషములకు జరుగు తున్నట్లు గ్రామ పెద్దలు విలేక రులకు ఒక ప్రకటనలో తెలి పారు. 6వ తారీకు శుక్రవారం నుండి 7వ తారీకు శనివారం వరకు స్వామివార్ల మహోత్స వాలు జరుగుతు న్నట్లు పేర్కొ న్నారు. ఈ సంద ర్భంగా ఈ కళ్యాణోత్సవం వేద పండితు లచే నిర్వహిం చబడు తున్నట్లు గ్రామ ప్రజలు భక్తులు తెలి పారు. కళ్యాణోత్సవానికి వచ్చిన భక్తులకు మధ్యాహ్నము అన్న దానం దాతలు కీర్తిశేషులు బొంతలలక్ష్మిరెడ్డి శ్రీమతి బొం తలలక్ష్మీదేవమ్మగార్ల కుమారు



లు బొంతల రామకృష్ణారెడ్డి ధర్మపత్ని శ్రీ మతి రమణమ్మ మరియు వారి కుటుంబ సభ్యులు ద్వారా జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కళ్యాణోత్సవానికి అందరూ ఆహ్వానితులే అని తెలిపారు. భక్తాదు లందరూ పాల్గొని స్వామివారి కళ్యాణోత్సవాన్ని దిగ్విజయం చేయా లని గ్రామ ప్రజలు కోరారు.

## ఖరీఫ్ పంటలపై రైతులకు అవగాహన



మంత్రాలయం , జూన్ 4, (శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని వి .తిమ్మాపురం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయాధికారి జీరా గణేష్ , ఏడిఏ వెంకటేశ్వర్లు శాస్త్రవేత్తలు సంగప్ప ,భారత మిల్లెట్ పరిశోధన సంస్థ అధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం ద్వారా రైతులకు ఖరీఫ్ పంటలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భారత మిల్లెట్ సంస్థ వారు మాట్లాడుతూ చిరుధా న్యాలు కొర్ర, సజ్జ, యాజమాన్య పద్ధతులు కొర్ర ,సజ్జ విలువ ఆధారిత పదార్థాలు గురించి రైతులకు తెలియజేయశారు. వ్యవసాయ ఏడిఏ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు సూచనలు తీసుకుంటే ఖరీఫ్ మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. శాస్త్రవేత్త డాక్టర్ మౌనిక మాట్లాడుతూ మిరుప , ఉల్లి , పత్తి పంట యాజమాన్య పద్దతులు , పంటల సస్యరక్షణ పై రైతులకు సూచనలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే స్కీమ్స్ ద్వారా ఖరీఫ్ సీజన్లో సాగు చేసే పంటలు గురించి వివరిం చారు. అనంతరం రైతులకు కంది, శనగ ,పత్తి మరియు సాయిల్ శాంపిల్ కలెక్షన్ లిటరేచ్చర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రైతులు , పాల్గొన్నారు

## ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

### యస్ఏపి క్యాంపు బైపాస్‌పై వాహనాల ప్రయాణం





కర్నూలు, జూన్ 4(శ్రీచక్ర): నగర పరిధిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. బుధవారం ఆయన యస్ఏపి క్యాంపులో బైపాస్ రహదారి నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో అధికంగా ట్రాఫిక్ ఉండే బళ్ళారి చౌరస్తాలో వాహనాల రద్దీని నియంత్రించాలనే రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఆదేశాల మేరకు, యస్ఏపి క్యాంపులో బైపాస్ రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. 130 మీటర్ల బైపాస్ రహదారి నిర్మాణం నిర్మించి, యస్ఏపి క్యాంపు అంతర్గత రహదారికి అనుసంధానం చేసి, హైదరాబాద్ వైపు నుండి వచ్చే వాహనాలను ఇంటర్ నేషనల్ ఫంక్షన్ సమీపంలో నుండి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోకి చేరుకునేలా చర్యలు చేపట్టామన్నారు. తద్వారా బళ్ళారి చౌరస్తాలో ట్రాఫిక్ తగ్గుతుందన్నారు. రూ.85 లక్షలతో పనులను చేపట్టామని, ఇప్పటికే డబ్ల్యూబియం రహదారి పూర్తి అయిందని, మధ్యనున్న గేటును సైతం తొలగించడం జరిగిందన్నారు. బుధవారం నుండి వాహనాల ప్రయాణం మొదలైందని, త్వరలో బైపాస్ రహదారి పనులు పూర్తి చేస్తామన్నారు. అంతకుముందు బుధవారపేట, సి.క్యాంపు రైతుబాజార్, అశోక్ నగర్, తదితర ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. 15వ వార్డు బుధవారపేట మైదానంలో రూ.40 లక్షలతో చేపట్టిన సుందరీకరణ పనులను పరిశీలించారు. మొక్కలు, నడకబాట, వ్యాయమ పరికరాల పనులు పూర్తి అయ్యాయని కమిషనర్ తెలిపారు. అలాగే మారెమ్మ గుడి దగ్గర ప్రధాన మురుగు కాలువ వద్ద ప్రజలు వ్యర్థాలు వేయకుండా రక్షణ వలయం ఏర్పాటు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. రైతు బజార్ నందు ర్యాంపు, రేకు షెడ్డు పనులను చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఆనంద్ థియేటర్ హంద్రీ నదిలో వ్యర్థాలు తొలగించాలని, ఒడ్డున పచ్చదనం పెంపొందించాలని కమిషనర్ ఆదేశించారు.కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, డిఈఈలు మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, బిల్డింగ్ ఇంస్పెక్టర్ అంజాద్ బాష, పారిశుద్ధ్య తనిఖీదారులు అనిల్, రమేష్, టిపిఈలు మహేష్, రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# కలిసి మెలిసి పండుగలు జరుపుకోవాలి

**నిబంధనలు పాటించాలి... పోలీసులకు సహాకరించాలి**
**చట్టం ముందు అందరూ సమానులే చట్టాలకు లోబడి ఉండాలి**
**సోషల్ మిడియాలో వచ్చే వదంతులను నమ్మకూడదు:జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**








కర్నూలు, జూన్ 4 (శ్రీచక్ర): ప్రజలు కలిసి మెలిసి పండుగలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సంధర్భంగా బుధవారం జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో శాంతియుత సమావేశం నిర్వహించారు. ఈ నెల 7 వ తేదిన బక్రీదు పండుగ సంధర్బంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కర్నూలు నగరంలోని వివిధ వర్గాలకు చెందిన సామాజిక మత పెద్దలతో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ప్రజలు కుల, మతాలనే బేధం లేకుండా భక్తి ప్రపత్తులతో అధ్యాత్మిక వాతవరణంలో పండుగలను జరుపుకోవాలన్నారు. అందరూ కలిసి మెలిసి సోదర భావంతో శాంతియుతంగా ఉండాలన్నారు. చట్టం ముందు అందరూ సమానులే, చట్టాలకు లోబడి ఉండాలన్నారు. చట్టాలను గౌరవించాలన్నారు. ఒకరినొకరు గౌరవించుకోవాలన్నారు. చట్టాన్ని చేతుల్లోకి చేతుల్లో తీసుకోకుండా సమాచారం ఇస్తే పోలీసుల పరంగా న్యాయం చేస్తామన్నారు. పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలన్నారు. కర్నూలు జిల్లా మతసామరస్యానికి ప్రతీకగా కొనసాగుతుందన్నారు. ఎక్కడైనా సమస్యలుంటే డయల్ 100 కి గాని, స్ధానిక పోలీసులకు గాని తెలియజేయాలన్నారు.ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతను పటిష్టం చేస్తామన్నారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ సుహృద్భావ వాతావరణం కల్పించడం కోసం కృషి చేయాలన్నారు. సమయస్ఫూర్తితో ఉండాలన్నారు. వదంతులు నమ్మకూడదన్నారు. సమాజంలో అందరూ సమిష్టి గా ఉంటూ బక్రీదు పండుగ, త్వరలో వచ్చే వినాయకచవితి పండుగలను ప్రశాంతవాతావరణంలో జరుపుకుంటూ పోలీసులకు సహకరించాలన్నారు. కర్నూలు తాలుకా పోలీసు స్టేషన్ పరిధిలోని బాలజీ నగర్ ? స్టాంటన్ పురం మధ్యలో ఒక పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటు చేయాలని మత పెద్దలు జిల్లా ఎస్పీకి విన్నవించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, కర్నూలు ఇంచార్జ్ డిఎస్పీ శ్రీనివాసాచారి, మత పెద్దలు, ప్రభుత్వ ఖాజీ మౌలానా షేక్ అబ్దుల్ సలాం, మౌలానా సయ్యద్ జాకీర్ అహమ్మద్ రషాధి, సందడి చంద్రశేఖర్, గోరంట్ల రమణ, ఇంథియాజ్ ఖాన్ , షాన వాజ్, సిఐలు... తేజమూరి, కేశవరెడ్డి, రామయ్యనాయుడు, నాగరాజా రావు, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో 2.38 లక్షల మందికి యోగా శిక్షణ

### నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ






కర్నూలు, జూన్ 4(శ్రీచక్ర): నగరంలోని 137 సచివాలయాల పరిధిల్లో 2,38,192 మంది పౌరులకు, మూడు విడతల్లో ఉచిత యోగా శిక్షణ ఇస్తున్నట్లు నగరపాలక అదనపు ఆర్జీవి కృష్ణ తెలిపారు. బుధవారం బిర్లా కాంపౌండ్‌లోని ఖానా ఖజానా వద్ద అదనపు కమిషనర్ 'స్ట్రీట్ యోగా'లో పాల్గొని, ఆసనాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యోగాంధ్ర మాసోత్సవ కార్యక్రమాలను, నగరంలో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నగరంలో 2,19,377 లక్షల మందిని యోగా యాప్‌లో నమోదు చేసి ఉచిత శిక్షణ ఇవ్వాలని ఆదేశించగా, ఆ సంఖ్యకు దాటి 2,38,192 మంది యోగా ఉచిత శిక్షణకు నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు. వారందరికీ ఆయా సచివాలయ పరిధిలో కార్యదర్శుల ద్వారా మూడు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నామని, తొలి దశ ప్రక్రియ ఇప్పటికే జరుగుతుందని చెప్పారు. వారంలోగా 2.38 మందికి శిక్షణ పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా యోగా యాప్‌లో నమోదు చేసుకున్న వారంతా ఈ నెల 21న నగరంలో నిర్వహించనున్న మెగా యోగా డే కార్యక్రమంలో పాల్గొనాలని అదనపు కమిషనర్ కోరారు.అనంతరం లక్ష్మీపురం, ముజఫర్ నగర్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను అదనపు కమిషనర్ అకస్మిక తనిఖీ చేశారు. హాజరు పట్టిక పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయా ప్రాంతాల్లో మెరుగైన పారిశుద్ధ్యం అందించేందుకు కృషి చేయాలని, ఫిర్యాదులు రానీయకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, యోగా సంఘం కార్యదర్శి అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మిభూదేవి చెన్నకేశవ స్వామి కళ్యాణం...

వెల్దుర్తి జూన్ 04 (శ్రీ చక్ర) : మండల పరిధిలోని ఎస్ పేరామల గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మి భూదేవి, చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం శనివారం పగలు 12 గంటల ఐదు నిమిషములకు జరుగుతున్నట్లు గ్రామ పెద్దలు విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తారీకు శుక్రవారం నుండి 7వ తారీకు శనివారం వరకు స్వామివార్ల మహోత్సవాలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ కళ్యాణోత్సవం వేద పండితులచే నిర్వహించబడుతున్నట్లు గ్రామ ప్రజలు భక్తులు తెలిపారు. కళ్యాణోత్సవానికి వచ్చిన భక్తులకు మధ్యాహ్నము అన్నదానం దాతలు కీర్తిశేషులు బొంతల లక్ష్మిరెడ్డి శ్రీమతి బొంతల లక్ష్మి దేవమ్మ గార్ల కుమారులు బొంతల రామకృష్ణారెడ్డి ధర్మపత్ని శ్రీమతి రమణమ్మ మరియు వారి కుటుంబ సభ్యులు ద్వారా జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కళ్యాణోత్సవానికి అందరూ ఆహ్వానితులే అని తెలిపారు. భక్తాదుల ందరూ దిగ్విజయం చేయాలని గ్రామ ప్రజలు కోరారు.



# ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

**పాణ్యం నియోజకవర్గంలో పెద్ద యెత్తున వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ**
**మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి**

కల్లూరు, జూన్ 4(శ్రీచక్ర): వైఎస్ఆర్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినోత్సవం కార్యక్రమంలో వేలాదిగా ప్రజలు,వైసీపీ కార్యకర్తలు పాల్గొని తమ నిరసన తెలియచేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, చేసిన మోసాలను తెలుపుతూ పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఇంటి దగ్గర నుంచి ర్యాలీగా కల్లూరు తహసీల్దార్ కార్యాలయం వరకు వెళ్లి బుధవారం తహసిల్దార్ కె. ఆంజనేయులుకి మెమోరాండం పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కాటసాని రాంభూపాల్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన టీడీపీ కూటమి, అధికారంలోకి వచ్చిన తర్వాత, అన్నింటినీ మర్చిపోయింది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్నా, ఎన్నికల్లో ఆర్భాటంగా ప్రకటించిన సూపర్ సిక్స్' హామీలతో పాటు 143 వాగ్దానాల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదు. అలా కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు వెన్నుపోటు పొడిచింది. టీడీపీ కూటమి ప్రభుత్వ తీరుతో రాష్ట్రంలో అన్ని రంగాలు నిర్వీర్యమయ్యాయి. దీంతో పిల్లలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు.. ప్రతి ఒక్కరూ ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. అన్ని రంగాలు తిరోగమనం. స్కూళు ,, ఆస్పత్రులు అన్నీ నాశనం. మరోవైపు తొలి ఏడాదిలోనే ఏకంగా రూ.15 వేల కోట్ల కరెంటు బిల్లుల షాక్. ఒక్కటంటే ఒక్క పథకం అమలు చేయకపోయినా ఏడాది కాలంలో దాదాపు రూ.1.50 లక్షల కోట్ల అప్పు. మరోవైపు యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేయడంతో, శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. మహిళలు, బాలికలు, దళితులకు రక్షణ కరువైంది. ఇదీ టీడీపీ కూటమి ప్రభుత్వ నిర్వాకం. వీటన్నింటిపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేలా, కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా 'వెన్నుపోటు దినం' నిర్వహిస్తున్నాం. అందులో భాగంగా రాష్ట్రమంతా ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా ర్యాలీలు నిర్వహించి, ఎక్కడికక్కడ ఉన్నతాధికారులకు ఇలా వినతి పత్రాలు అందజేస్తున్నాం. కావున, మీరు దయ ఉంచి, కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసేలా చూసి ప్రజలకు మేలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6 వేలు కాకుండా, తాము రూ.20 వేలు ఇస్తూ, మొత్తం రూ.26 వేల పెట్టుబడి సాయం చేస్తామని తొలుత ప్రకటించారు. ఆ తర్వాత మాట మార్చి, కేంద్రం ఇచ్చే దాంతో కలిపి ప్రతి రైతుకు రూ.20 వేల పెట్టుబడి సాయం చేస్తామని వెల్లడించారు. అయితే వరసగా రెండో ఏడాది ఖరీఫ్ సీజన్ దాదాపు ప్రారంభం అవుతున్నా, ఇస్తానన్న రైతు భరోసా రూ.20 వేల ఊసే లేదు. గత ఏడాది కూడా ఇవ్వలేదు. ఈ ఏడాది ఇప్పటికీ అందలేదు. అలా ప్రతి రైతుకు రూ.40 వేల బాకీ. ఈ రెండో ఏడాది ప్రతి రైతుకు మరో రూ.20 వేలు కలుపుకుంటే.. మొత్తంగా ఈ రెండో ఏడాది కూడా గడిస్తే..రూ.40 వేలు ప్రతి రైతుకు ఈ ప్రభుత్వం ఎగనామం పెట్టింది. బాకీ పడింది. బకాయిల సహా ఈమొత్తం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి అమ్మ ఒడి కింద రూ.15 వేల చొప్పున ఇస్తామని ఎగనామం పెట్టారు. రెండేళ్లకు ప్రతి పిల్లాడికి రూ.30 వేలు బాకీ పడ్డారు. వెంటనే అమ్మకు వందనం పథకాన్ని అమలు చేయాలని, గతేడాది బకాయిలతో కలిపి ప్రతి పిల్లాడికీ ఈ ఏడాది రూ.30వేలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల మధ్య ఉన్న ప్రతి మహిళకు నెలకు రూ.1500 అంటే సంవత్సరానికి రూ.18 వేలు ఇస్తామన్నారు. దాన్ని ప్రతి ఇంటికీ ప్రచారం చేస్తూ ఆడ బిడ్డ నిధి అని దీనికి ఒక బ్రహ్మాండమైన పేరు పెట్టారు.అంటే ప్రతి మహిళకూ టీడీపీ కూటమి ప్రభుత్వం పడిన బకాయి ఏకంగా రూ.36 వేలు. వీటిని వెంటనే చెల్లించాలని డిమాండ్‌చేస్తున్నాను. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. తొలి ఏడాది ఎగ్గొట్టారు. వెంటనే ఈ హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను. నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతి ఇస్తామన్నారు. కానీ, ఇవ్వకుండా తొలి ఏడాది రూ.36 వేలు ఎగ్గొట్టారు. రెండో ఏడాది కూడా కేటాయింపు లేదు. అంటే అది మరో రూ.36 వేలు. అలా రెండేళ్లకు కలిపి ప్రతి నిరుద్యోగికి కూటమి ప్రభుత్వం రూ.72 వేలు బాకీ. వీటిని కూడా చెల్లించాలి. దీపం పథకంలో ప్రతి కుటుంబానికి ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించారు. ఈ పథకాన్ని వెంటనే సంతృప్త స్థాయిలో అమలు చేయాలని, మూడు గ్యాస్ సిలెండర్ల డబ్బులను నేరుగా లబ్ధిదారులైన మహిళల ఖాతాలో వేస్తారని డిమాండ్ చేస్తున్నాం. 50 ఏళ్లు దాటిన బీసీ, ఎస్సీ, మైనార్టీలకు నెలకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామన్నారు. అలా ఏడాదికి రూ.48 వేలు. రెండేళ్లలో రూ.96 వేలు బాకీ. దీన్ని కూడా వెంటనే అమలు చేయాలి. పెద్ద చదువులు చదువుతున్న పిల్లాడికి ఫీజు రీయింబర్స్‌మెంట్‌గా విద్యాదీవెన కింద, ప్రతి క్వార్టర్‌కు రూ.700 కోట్ల చొప్పున ఏటా రూ.2,800 కోట్లు. అలాగే లాడ్జింగ్ అండ్ బోర్డింగ్ ఖర్చులకు గానూ వసతి దీవెన కింద గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఏటా ఏప్రిల్‌లో రూ.1,100 కోట్లు ఇచ్చేవాళ్లం. అలా ఈ రెండింటికీ ఏడాదికి రూ. 3,900 కోట్లు ఖర్చు చేయాలి. కాగా, రెండు పథకాలకు సంబంధించి గత ఏడాది రూ.3,200 కోట్ల బకాయిలు పెట్టగా, ఈ ఏడాది అమలు చేయాలంటే మరో రూ.3,900 కోట్లు కావాలి. రెండూ కలిపితే పిల్లలకు రూ. 7,100 కోట్లు కావాలి. కానీ, ఈ ఏడాది బడ్జెట్లో విద్యాదీవెన కింద చూపిన మొత్తం రూ.2,600 కోట్లు మాత్రమే. వెంటనే ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు విడుదలచేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఆరోగ్యశ్రీ పథకంలో నెట్‌వర్క్ ఆస్పత్రులకు బిల్లులు చెల్లించడం లేదు. నెలకు రూ.300 కోట్ల చొప్పున గత ఏడాది రూ.3,600 కోట్లు బకాయి పడ్డారు. బిల్లులు ఇవ్వకపోవడంతో ఆస్పత్రులు వైద్యానికి నిరాకరిస్తున్నాయి. ఇక శస్త్ర చికిత్స తర్వాత రోగికి విశ్రాంతి సమయంలో, వైద్యులు సూచించినంత కాలం చేసే ఆర్థిక సాయం





'ఆరోగ్య ఆసరా' ఊసే ఈ కూటమి ప్రభుత్వం ఎత్తడం లేదు. వీటిని కూడా వెంటనే చెల్లించాలి. ఇక పెన్షన్ల విషయానికి వస్తే.. గత ఏడాది ఎలక్షన్ కోడ్ వచ్చే నాటికి ఏకంగా 66,34,372 పెన్షన్లు ఇస్తూ ఉంటే.. కూటమి ప్రభుత్వంలో అవి 62,95,565కు పడిపోయాయి. ఈ నెల పంపిణీచేసింది కేవలం 61.48 లక్షలు మాత్రమే. దాదాపుగా 4 లక్షల పెన్షన్లు తగ్గాయి. వెంటనే పెన్షన్ల కోతను విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. వెనువెంటనే కొత్త పెన్షన్లు కూడా మంజూరు చేయాలని కోరుతున్నాం. ఇలా సూపర్ సిక్స్.. సూపర్ సెవన్‌లు పక్కన పెడితే.. మిగిలిన 143 హామీల పరిస్థితి దారుణం. వాలంటీర్లకు రూ.10 వేల జీతం కట్. అంత కంటే దారుణం. వారి తొలగింపు. పెళ్లి కానుక రూ.లక్ష కట్. పెట్రోల్ డీజిల్ ధర తగ్గింపు లేదు.చంద్రన్న బీమా. సహజ మరణానికి రూ.5 లక్షలు, ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.10 లక్షలు అన్నారు. వాటినీ ఇవ్వడం లేదు. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అన్నారు. ఇదీ ఒట్టి మాటే అయింది. మరోవైపు సున్నా వడ్డీ రుణాలు కూడా శూన్యం.ఆటో డ్రైవర్లకు, ట్యాక్సీ డ్రైవర్లకు.. హెవీ లైసెన్స్ ఉన్న ప్రతి లారీ, టిప్పర్ డ్రైవర్‌కు ఏటా రూ.15 వేలు అన్నారు. ఇది గత ప్రభుత్వంలో అమలు చేసిన వాహనమిత్ర పథకం. ఇదీ గాలికి పోయింది. ముస్లింలకు మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అన్నారు. ఒక్కరంటే ఒక్కరికి కూడా ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వ. అనైతిక పర్వం:రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక, హత్యలు 390. హత్యలు, హత్యాయత్నాలు, దాడులకు గురైన వైయస్సార్ సీపీ, నాయకులు, కార్యకర్తలు 766 మంది. వైయస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు 2,466. జైలుకు వెళ్లిన వైయస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు 500 మంది. అక్రమ కేసులు నమోదైన సోషల్ మీడియా యాక్టివిస్టులు 440 మంది.కేసులు నమోదై జైలుకు వెళ్లిన సోషల్ మీడియా యాక్టివిస్టులు 79 మంది. దాడులకు గురైన జర్నలిస్టులు 11 మంది. జర్నలిస్టులపై అక్రమ కేసులు 63. జైళ్లకు వెళ్లిన జర్నలిస్టులు 8 మంది. మహిళలపై లైంగిక దాడులు, అత్యాచారాలు 198.ప్రజా సంఘాల నాయకులపై అక్రమ కేసులు 73. జైలుకు వెళ్లిన ప్రజా సంఘాల నాయకులు ఇద్దరు. అధికారులకు వేధింపులు:టీడీపీ కూటమి పాలనలో వేధింపులకు గురైన అధికారులు 199 మంది. వారిలో ఏఎస్పీలు 27, డీఎస్పీలు 42, సీఐలు 119 మంది. ఐపీఎస్‌లు డీజీ ర్యాంక్ అధికారి. పీఎస్ఆర్ అంజనేయులుపై అక్రమ కేసు పెట్టారు. మరో డీజీ ర్యాంక్ దళిత అధికారి సునీల్‌కుమార్ సస్పెండ్ చేశారు. అడిషనల్ డీజీ ర్యాంకు అధికారి సంజయ్. సీనియర్ ఐపీఎస్ ఐజీ ర్యాంక్ అధికారి కాంతిలాల్ రాణా, ఐజీ ర్యాంక్ ఆఫీసర్ విశాల్ గున్నీ, ఐజీ ర్యాంకు అధికారి రఘురామిరెడ్డి. ఇంకా ఐపీఎస్ అధికారులు రవిశంకర్ రెడ్డి, నిశాంత్‌రెడ్డి, పి.జాషువా కూడా వేధింపులకు గురయ్యారు. మరో రిటైర్డ్ అధికారి విజయ్‌పాల్‌ను అక్రమంగా అరెస్టు చేశారు. ఇలాంటి కక్షసాధింపు చర్యలను విరమించుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నాం. సంక్షేమం లేదు. అభివృద్ధి అంత కంటే లేదు. పథకాల అమలు లేదు. ఇచ్చిన హామీలు కూడా అమలు చేయడం లేదు. కాబట్టి, కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేసేలా మీరు చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ నగర మేయర్ బి వై రామయ్య, వైయస్సార్సీపి కార్పొరేటర్లు,పాణ్యం నియోజకవర్గంలోనీ కల్లూరు, ఓర్వకల్లు, పాణ్యం మరియు గడివేముల మండల నాయకులు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వెన్నుపోటు చరిత్ర జగన్ దే..

## -ఏడాదిలో 70 శాతం హామీలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వందే-టీడీపీ ఇన్చార్జి రాఘవేంద్రరెడ్డి



మంత్రాలయం , జూన్ 4, (శ్రీచక్ర) : వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వై ఎన్ జగన్ వెూహన్ రెడ్డి ప్రభుత్వంలోమద్యపాన నిషేధం పై మాట తప్పి మడమతిప్పి విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికి వెన్నుపోటుపొడిచి, మెగా డీఎస్సీ హామీపై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచి అన్న క్యాంటీన్లు రద్దుచేసి పేదలను కార్మికులను వెన్నుపోటు పొడిచిన ఘనత జగన్మోహన్ రెడ్డి దక్కిందని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో పార్టీ కార్యాలయంలో అయన విలేకరులతో మాట్లాడారు అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 70% హామీలు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. కుంభకోణాల నుంచి ప్రజాదృష్టి మళ్ళించడానికి జగన్ బృందం చేస్తున్న నాటకం వెన్నుపోటు కార్యక్రమం అని ఎద్దేవా చేశారు.ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుండి గెంటేసి కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచిన వ్యక్తి ఐదేళ్ల పనులు 80% హామీలకు అమలు చేయని వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినమొదటి నెలలోనే 4000 పింఛన్ పెంచి ఇచ్చామన్నారు. 16347 మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి మొదటి సంతకంతోనే మాట నిలబెట్టుకున్నాం ప్రభుత్వం మా కూటమి ప్రభుత్వం ,దీపం 2 కింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం ఇప్పటికీ కోటి సిలిండర్లు ఇచ్చాం.ఈ పథకం కోసం ఏడాదికి 2684 కోట్లు ఖర్చు చేశామన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టి 1200 కోట్లు ఖర్చు చేసి 20,000 కీలో మీటర్లు మేరకు రోడ్లు బాగుచేసిన ఘనత మా కూటమి ప్రభుత్వానిదే అన్నారు. మత్స్యకారులకైతే ఉపాధి దెబ్బ తినకూడదని ఉద్దేశంతో 217 జీవో ను రద్దు చేశాం. వారికి పథకం ద్వారా 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి ఇప్పటికీ 259 కోట్లు అందజేశామన్నారు.రైతులకు ధాన్యం బకాయిలు పెట్టిన 1674 కోట్లు విడుదల చేశామన్నారు. ప్రజలుకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వం పై బురద చల్లడమే వైసీపీ పార్టీ నాయకులు పనిగా పెట్టుకున్నారన్నారు.

# మండల స్థాయి యోగ పోటీలు నిర్వహణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**జిల్లాలో సుమారు 8 లక్షల యోగ రిజిస్ట్రేషన్లు ఇప్పటి వరకు 1,400 యోగ ప్రాంగణాలు**

**రిజిస్ట్రేషన్ 5 వేలు ప్రాంగణాల రిజిస్ట్రేషన్లు లక్ష్యంగా పూర్తి చేయాలి**

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



భీమవరం జూన్ 4 శ్రీచక్ర.బుధవారం జిల్లా కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి యోగాంధ్ర 2025 నిర్వహణపై జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎం ఈ ఓ లతో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో నిర్వహిస్తున్న యోగ పోటీలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి అన్నారు. యోగ పోటీల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. యోగ అభ్యాసనాలు చేసేందుకు వీలుగా ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో ఒక యోగ ప్రాంగణం గుర్తించి, జిల్లాలో 5 వేలకు పైగా రిజిస్ట్రేషన్ లు చేయవలసి ఉండగా ఇప్పటివరకు 1,400 మాత్రమే రిజిస్ట్రేషన్ లు పూర్తి చేయటం జరిగిందని, మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని అన్నారు. ప్రతి 70 మందికి ఒక ట్రైనర్ చొప్పున జిల్లాలో 5,800 మంది ట్రైనర్లను ఏర్పాటు చేసామన్నారు. నేటికీ జిల్లాలో సుమారు 8 లక్షల మంది రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకున్నారని అన్నారు. అందరూ మూడు రోజులు పాటు యోగ శిక్షణలో పాల్గొనేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మండలంలోనూ నిర్వహించే యోగ ఆటల పోటీలు సంబంధించిన ఫోటోలు, వీడియోలు వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. జూన్ 9వ తేదీన భీమవరం జువ్వలపాలెం రోడ్డులో అల్లూరి సీతారామరాజు శృతి వనం దగ్గర సుమారు 2 వేల మంది యోగ అభ్యాసాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగ ప్రాధాన్యతను తెలుసుకునేలా యోగా కార్యక్రమాలను నిర్వహించాలని తద్వారా కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేలా చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# దాససాహిత్య శిబిరం విజయవంతం



మంత్రాలయం, జూన్ 4,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆదేశాల మేరకు రెండు రోజుల పాటు నిర్వహించిన దాస సాహిత్య శిబిరం బుధవారం విజయవంతంగా ముగిసింది. రెండు రోజుల పాటు నిర్వహించిన దాస సాహిత్య శిబిరంలో ముఖ్యంగా ఎస్ వర్షిణి ఆంధ్ర, తెలంగాణ భజనామం డలికి హరిదాసు పాటల శిక్షణ ఇచ్చారు. అనంతరం శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వారికి రాఘవేంద్ర స్వామి చిత్రపటం అందజేసి ఆశీర్వదించారు.



# ప్రజల పాలిట కూటమి ప్రభుత్వం టిడిపిది వెన్నుపోటు దినం,

**బుట్ట రేణుక ఆధ్వర్యంలో వైకాపా కార్యకర్తలతో భారీ ర్యాలీ, కూటమి ప్రభుత్వ మోసాలకు వ్యతిరేకంగా భారీ ఎత్తున నిరసనగలం, డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత**





,ఎమ్మిగనూరు,జూన్,4 (శ్రీ చక్ర):-టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'వెన్నుపోటు దినం' కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరులో ఘనంగా వెన్నుపోటు దినం ఆందోళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక నేతృత్వంలో స్థానిక పార్టీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు వైకాపా కార్యకర్తలు, ప్రజలతో కలిసి భారీగా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ విభాగ అధ్యక్షులు వై.రుద్ర గౌడ్ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ, వీరితోపాటు వేలాదిమంది పార్టీ శ్రేణులు పాల్గొని నినాదాలతో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల తీరును తీవ్రంగా ఖండించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కి వినతిపత్రాన్ని అందజేశారు. ఇందులో కూటమి టిడిపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్, 143 హామీల అమలుపై విఫలమై ప్రజలను ఘనంగా మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు.ఈ సందర్భంగా బుట్టా రేణుక మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రతి వర్గాన్ని నిరాశపరిచింది అని తెలిపారు. రైతులకు ఇచ్చే పెట్టుబడి సాయం 'రైతు భరోసా', విద్యార్థుల కోసం 'విద్యా దీవెన', 'వసతి దీవెన', మహిళల కోసం 'ఆడబిడ్డ నిధి', 'అమ్మ ఒడి', నిరుద్యోగులకు భృతి వంటి పథకాలన్నీ తమ అధికారం దర్పణానికి మాత్రమే, ఊహ గణాలకి మాత్రమే వాడుకొని ప్రజలను టిడిపి ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందని వైకాపా పార్టీ కార్యకర్తలు ప్రజలు రాజకీయ విశ్లేషకులు తీవ్రంగా విమర్శించారు.సంవత్సరంలోనే ప్రతి ఒక్కరికి లక్షల్లో బకాయిలు ఏర్పడ్డాయని తెలిపారు. పెన్షన్లు తగ్గించబడ్డాయి. పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరిగాయని తెలిపారు. కూటమి ప్రభుత్వమైన టిడిపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేశారని వైకాపా ఇంచార్జ్ బుట్టా రేణుక తెలిపారు.అలాగే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై, నేతలపై, సామాజిక ఉద్యమకారులపై, జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టి, అరెస్టులు చేయడం కూటమి ప్రభుత్వ తీరును చూపిస్తోందని ఆమె అన్నారు. అధికారులను కూడా వేధించడమే కాకుండా, పలువురు ఐపీఎస్ అధికారులను టార్గెట్ చేయడం కక్షసాధింపు చర్యలకే ఇందుకు నిదర్శనం అని తెలిపారు.ప్రజల జీవితాల్లో మార్పు తేవాలని చెప్పిన టిడిపి ప్రభుత్వం, ప్రజలను, రైతులను తీవ్రంగా నాశనం చేసిన పాలనను మేము, ప్రజలందరూ కళ్ళెదుటే చూస్తున్నామని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వ టిడిపి మోసపూరిత ప్రభుత్వ తీరుపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరికి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా మా గళాన్ని వినిపించుకుంటున్నాం అని ఎమ్మిగనూరు వైకాపా ఇన్చార్జ్ బుట్టా రేణుక భారీ ఎత్తున ప్రజల ఎదుటి టిడిపి ప్రభుత్వం ఇచ్చిన హామీల నిరసనగలన్నీ ప్రజల ఎదుట ఎండగట్టారు.


# క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న మహిళలను ఆదుకునేలా క్షేత్ర స్థాయిలో వ్యవస్థను బలోపేతం చేయాలి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






కర్నూలు, జూన్ 04 (శ్రీచక్ర): క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న మహిళలను ఆదుకునేలా క్షేత్ర స్థాయిలో వ్యవస్థను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళల కోసం అమలు చేస్తున్న వన్ స్టాప్ సెంటర్,మహిళా హెల్ప్‌లైన్, నారీ అదాలత్, శక్తి సదన్ తదితర కార్యక్రమాల అమలుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న మహిళలను ఆదుకునేలా జిల్లా హెడ్ క్వార్టర్ లోనే కాకుండా డివిజనల్, మండల హెడ్ క్వార్టర్ లో ఈ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ఇందుకోసం అంగన్వాడి వర్కర్ల సేవలతో పాటు మహిళా పోలీస్ ల సేవలను కూడా వినియోగించుకోవాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు. వన్ స్టాప్ సెంటర్ లో అందించే సేవలకు సంబంధించి రిజిస్టర్ లు ఖచ్చితంగా మెయింటైన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. వన్ స్టాప్ సెంటర్ భవన నిర్మాణం అసంపూర్ణంగా ఉందని కలెక్టర్ దృష్టికీ తీసుకొని రాగా వెంటనే ఎస్టిమేట్స్ రూపొందించి తనకు పంపాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు. మహిళా హెల్ప్‌లైన్, నారీ అదాలత్, బేటి బచావో బేటి పడావోగురించి ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు.. శక్తి సదన్ కి సంబంధించి వొకేషనల్ ట్రైనింగ్ తీసుకున్న మహిళలకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమల శాఖ సమన్వయంతో పరిశ్రమలతో టై అప్ చేయాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు..అక్కడ ఉన్న మహిళలను అందర్నీ ఎస్ హెచ్ జీ గ్రూప్ ల్లో చేర్పించాలన్నారు. అదే విధంగా ఏ ప్రభుత్వ పథకం ద్వారా అర్హత ఉందో, ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో పరిశీలించి, ఆ స్కీముల్లో ఈ మహిళలను చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఐసీడీఎస్ పీడీని ఆదేశించారు. ఏ విధంగా వీరికి ఉపాధి కల్పించి సాయం చేయవచ్చో చూడాలన్నారు. ఇందుకోసం ఒక కో ఆర్డినేటర్ ఏర్పాటుచేసి వీరికి హెల్ప్ చేసే విధంగా చర్యలు తీసు కోవాలని కలెక్టర్ ఐసీడీఎస్ పీడీని ఆదేశించారు..అదే విధంగా జిల్లా ఉపాధి కల్పన అధికారి ద్వారా కూడా అర్హులైన మహిళలకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. శిశు సంక్షేమ మహిళా అభివృద్ధి అధికారులకు ప్రభుత్వం మహిళల కొరకు అమలు చేస్తున్న అన్ని పథకాలపై అవగాహన కలిగి ఉండి, క్షేత్ర స్థాయిలో మహిళలకు తెలియచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ వన్ స్టాప్ సెంటర్ ద్వారా సర్వీస్లకు సంబంధించి రిజిస్టర్ లు ఖచ్చితంగా మెయింటైన్ చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. పరిహారం కేసులను పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు కలెక్టర్ కార్యాలయానికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, ఐసిడిఎస్ పిడి నిర్మల, డిఎంహెచ్వో డాక్టర్.శాంతి కళా, సెట్కూరు సీఈవో వేణుగోపాల్, విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ , ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనతోనే రాష్ట్రం సువర్ణమయం. కూటమి ఏడాది పాలన పై అంబరాన్ని అంటిన సంబరాలు.





రామచంద్రపురం, జూన్ 4(శ్రీచక్ర) రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని బలపరుస్తూ సంపూర్ణ విజయం అందించి,నవ్యాంధ్ర రాష్ట్రానికి జన రంజక సుపరిపాలనకు ప్రభుత్వాన్ని బలపరిచిన మహత్తరమైనరోజు, రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చి సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం రామచంద్రపురం నియోజవర్గ కూటమి పార్టీ నాయకులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సంబరాలు చేసుకున్నారు.దీంతో కేకు కోసి, మిఠాయిలు పంచి, బాణాసంచా కాల్చి ఒక పండుగ వాతావరణంలో సంబరాలు చేసుకున్నారు. కూటమి పార్టీ నేత మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో కూటమి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రామచంద్రపురంలో మంత్రి సుభాష్ కార్యాలయానికి చేరుకున్న తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు భారీ ర్యాలీగా మెయిన్ రోడ్డు మీదుగా రాజగోపాల్ సెంటర్ కు చేరుకున్నారు. యువత పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ సందడి చేశారు. అనంతరం రాజగోపాల్ సెంటర్ లో జరిగిన బహిరంగ సభలో సత్యం మాట్లాడుతూ గత ఐదేళ్లలో జరగని అభివృద్ధి కేవలం ఏడాదిలోనే జరగడం పట్ల వైసీపీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. రామచంద్రపురం నియోజవర్గాన్ని ఏడాది కాలంలో రూ.125 కోట్లతో మంత్రి సుభాష్ అభివృద్ధి చేసి చూపించారన్నారు.ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక పిల్లి పిల్ల కాకులు అవినీతి, అక్రమాలు అంటూ నిరాదరణ ఆరోపణలు చేస్తున్నారన్నారు. దమ్ముంటే అవినీతిని నిరూపించాలని సవాల్ విసిరారు. ఒక్క కూటమి ప్రభుత్వమే ఈ రాష్ట్రాన్ని బాగు చేయగలదని నమ్మిన ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేటుతో భారీ విజయం ఇచ్చారన్నారు. కూటమి ఇచ్చిన ఎలక్షన్ హామీలన్నీ ఏడాదిలోపే 70 శాతం పైగా అమలు చేసి చరిత్ర సృష్టించారన్నారు. సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కూటమిపాలనపై మతి చలించి, పిచ్చివాగుడు మాట్లాడుతూ వెన్నుపోటు దినం అంటూ సిగ్గు లేకుండా ప్రవర్తిస్తున్నారన్నారు. ఐదేళ్లలో చేయలేని అభివృద్ధి పనులు, ఏడాదిలో చేసి చూపించడం వెన్నుపోటా..! హామీలన్నీ అమలు చేయడం వెన్నుపోటా..! అసలు వెన్నుపోటు అంటే ఏంటో అర్థం తెలుసా .. ప్రజలను నమ్మించి మోసం చేసిన మీది వెన్నుపోటు.. అభివృద్ధిని పక్కనపెట్టి.. అన్యాయాలు, అక్రమాలు చేసి నమ్మిన ప్రజలను మీరు వెన్నుపోటు పొడిచారు అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసిపి పార్టీ ప్రజల ఆగ్రహానికి గురై ఏడాది అయిందని వైసిపి పార్టీ చచ్చిన రోజని, భూస్థాపితం అయ్యిందని సంవత్సరికం చేసుకుని ప్రజలకు క్షమాపణలు చెప్పండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ కూటమి భాగస్వామ్యంతో ఏర్పడిన ప్రభుత్వం జనరంజక పాలన అందిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఏడాదిలోపే అమలు చేయడ శుభ పరిణామం అన్నారు. రాష్ట్ర ప్రజలను, తల్లిని, చెల్లిని, నిరుద్యోగులను, ఎస్సీ,ఎస్టీ, బీసీలను ఇలా అన్ని వర్గాలను మోసం చేసి మాట తప్పి, వెన్నుపోటు పొడిచిన జగన్ ఇప్పుడు కపట నాటకాలు ఆడుతున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తన సొంత నిధులను వెచ్చించి కష్టాల్లో, బాధల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు గతంలో ఏ నాయకుడు చేయలేదన్నారు.

# బీసీలు ఎదుర్కొంటున్న శ్మశాన వాటికను సందర్శించిన వైకాపా ఇన్చార్జ్ బుట్టా రేణుక,

**- బీసీ వర్గాలకు న్యాయం జరిగే వరకు పోరాడుతానని హామీ,**





ఎమ్మిగనూరు, జూన్, 4 (శ్రీ చక్ర):-నియోజకవర్గంలోని 22 బీసీ కులాల నేతల ఆహ్వానంపై ఎమ్మిగనూరులోని బీసీ శ్మశాన వాటికను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక సందర్శించారు. బిసి శ్మశాన వాటిక స్థలంపై నెలకొన్న సమస్యలను బీసీ వర్గాల నేతలతో అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీ వర్గాలకు శ్మశాన వాటిక స్థలం విషయంలో ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తానని బీసీ వర్గాల నేతలకు హామీ ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బీసీలకు న్యాయం చేయడంలో ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. బీసీ కులాలకు పూర్తిగా మద్దతు తెలుపుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా విప్లవానికి నియంత నాయకులకు కనువిప్పు కలిగించిన రోజు

**నన్ను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటా.. మీలో ఒకడిగా ఉంటాను. గత సార్వత్రిక ఎన్నికల ఫలితాల ప్రజా తీర్పుపై మంత్రి సుభాష్ స్పందన**



రామచంద్రపురం, జూన్ 4 (శ్రీచక్ర)గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా తీర్పుతో ఉన్మాది, తుగ్లక్ పాలన అంతం అయిన రోజు ఇది .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు , ప్రజా విప్లవానికి నియంత పాలకులకు కనువిప్పు కలిగించిన రోజు అని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం బుధవార ఒక ప్రకటన ద్వారా గత ప్రభుత్వ కాలంలో అరాచక పాలనతో పాటు తమ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంకాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమంపై తన మనసులోని మాటను వెలుగబుచ్చారు.అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు, సైకో పాలనకు అంతం పలికిప్రతి పౌరుడూ స్వేచ్ఛ, ప్రశాంతత పొందిన రోజని ఒక ఉద్యమంలా ఓట్లేసి తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన రోజుగా అభివర్ణించారు .గత ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజు..పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు జూన్ 4వతేదీ అని పేర్కొన్నారు.ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతగా భావించి ప్రతి రోజూ పనిచేస్తున్నామన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలనను గాడిన పెట్టి సంక్షేమాన్ని అందిస్తూ... అభివృద్ధి పట్టాలెక్కించాం. రాష్ట్ర దశ, దిశను మార్చేందుకు ఇచ్చిన ఏకపక్ష తీర్పుకు ఏడాది పూర్తయిన సందర్భంగా నాటి విజయాన్ని గుర్తుచేసుకుంటూ రాష్ట్ర ప్రజలకు, రామచంద్రపురం నియోజకవర్గంలోని నా కుటుంబ సభ్యులందరికీ శిరసు వంచి ప్రణామాలు తెలియజేస్తున్నానని, వచ్చే 4 ఏళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలోనూ, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్తానని హామీ ఇస్తున్నాను. విధ్వంస పాలకులపై రాజీలేని పోరాటంతో కూటమి విజయానికి నాంది పలికిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాట్లు పేర్కొన్నారు .మీలో ఒకడిగా మీ అందరి వాడిగా మీతోనే ఉంటూ మీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని మాట ఇస్తున్నానని ఈ నా జీవితం ప్రజాసేవకే అంకితం చేస్తానని మనసా.. వాచా.. కర్మణా మరోసారి అంతఃకరణ శుద్ధితో ప్రమాణం చేస్తున్నానని మీ ప్రేమాభిమానాలు దీవెనలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## రామచంద్రపురంలో వైసిపి నిరసన ర్యాలి


**ఆర్డీవో అఖిలకు వినతి పత్రం అందజేత**





రామచంద్రపురం, జూన్ 4(శ్రీచక్ర) వైఎస్ఆర్సిపి అధ్యక్షులు , మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్ర బోస్ ,రామచంద్రపురం వైస్సార్సీపీ ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో "వెన్నుపోటు దినం" నిరసన కార్యక్రమం నియోజకవర్గం వైసీపీ శ్రేణులతో నిర్వహించారు. ఈ మేరకు బుధవారం రామచంద్రపురం నియోజకవర్గ స్థాయిలో ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో వైఎస్ఆర్సిపి శ్రీను భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం నుండి బారీ ర్యాలీతో బయలుదేరిన ఆపార్టీ శ్రేణులు నినాదాలు చేసుకుంటూ ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ఆర్డీవో దేవరకొండ అఖిలకు రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ,వైసీపీ ఇన్చార్జి పిల్లి సూర్య ప్రకాష్ పలువురు వైయస్సార్ సిపి శ్రేణులతో కలిసి ప్రభుత్వ వైఫల్యాలుతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం రాజ్యసభ పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సంవత్సరం కాలం అయినప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయిందని, ముఖ్యంగా విద్యపై నిర్లక్ష్య ధోరణితో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. అదేవిధంగా నాడు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందేదని నేడు ఆ పరిస్థితి లేదని అన్నారు. ప్రధానంగా విద్య, వైద్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే పనిచేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సుపరిపాలన మొదలై - పీడా విరగడై ఏడాది పూర్తయిన సందర్భంగా సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



కొయ్యలగూడెం జూన్ 4 ( శ్రీ చక్ర)రాష్ట్రంలో సుపరిపాలన మొదలై – పీడ విరగడ ఏడాది పూర్తయిన సందర్భంగా సంక్రాంతి – దీపావళి పండుగ నిర్వహణకు జనసేన పార్టీ పిలుపునిచ్చ నేపథ్యంలో బుధవారం రాత్రి కొయ్యలగూడెం మండల కేంద్రంలో జనసేన ఎన్డీఏ కూటమి నేతల ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాల్లో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు.ఈ సంబరాల్లో భాగంగా కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ప్రజల ఆశలకు వెలుగుల వేసిన దీపావళి ఇలాంటి పాలన మొదలై సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఈరోజు మన రాష్ట్రం మీద వెలుగుల జల్లు కురుస్తుందని, సైకో పాలనకి అంతం పలికి, ప్రతి పౌరుడు స్వేచ్ఛ ప్రశాంతత పొందిన రోజు ఈ రోజు అని,ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజుని,పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు జూన్4 అని,ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతగా భావించి ప్రతి రోజూ పనిచేస్తున్నాం అన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షల నెరవేర్చేందుకు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలనను గాడిన పెట్టి...సంక్షేమాన్ని అందిస్తూ. అభివృద్ధి పట్టాలెక్కించామని రాష్ట్ర దశ దిశను మార్చేందుకు ఇచ్చిన ఏకపక్ష తీర్పుకు ఏడాది పూర్తయిన సందర్భంగా నాటి విజయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రజలకు శిరసు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. వచ్చే 4 ఏళ్లలో నియోజకవర్గంలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.విధ్వంస పాలకులపై రాజీలేని పోరాటంతో కూటమి విజయానికి నాంది పలికిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కార్యకర్తలకు, నాయకులకు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.



# ఆరోగ్యానికి మించిన ఐశ్వర్యం లేదు

**– ప్రజల ఆరోగ్యం పై వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి.**
**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**









భీమవరం జూన్ 4 శ్రీ చక్ర.సరైన వైద్యంతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరుగుతుందని, ఇందుకు ప్రభుత్వ వైద్యాధికారులు, సిబ్బంది కృషి ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.బుధవారం భీమవరం విష్ణు కాలేజీ సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని వివిధ వైద్య అంశాలు, పౌష్టికాహారం పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో డెలివరీలు చేయడం, మంచి వైద్య సేవలను అందించడం ద్వారా స్థానిక ప్రజలలో నమ్మకాన్ని పొందాలన్నారు. పీహెచ్సీలో డెలివరీకి వైద్యం దొరకదనే సందేహం ప్రజల్లో ఉండకూడదని, ఈ విధమైన కారణంతోనే ప్రైవేట్ హాస్పిటల్స్ కు ఒక వారం రోజులు ముందే వెళ్ళి జాయిన్ అవ్వడంతో చాలా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఒక డెలివరీకి ఖర్చు సుమారు యాభై వేల పైమాటే అని, ఈ విషయం వారిని ఆర్థికంగా దెబ్బతీస్తుందన్నారు. అన్ని సౌకర్యాలు ఉన్న పీహెచ్సీలలో డెలివరీలను కచ్చితంగా నిర్వహించాలన్నారు. మే నెలలో అత్యధిక డెలివరీలు నిర్వహించిన వేల్పూరు, పెనుమంట్ర, మంచిలి, లంకలకోడేరు, పోడూరు పీహెచ్సీల వైద్యాధికారులను, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. తక్కువ బరువుతో పుట్టిన పిల్లలను, ఎత్తు, బరువు పెరగని పిల్లలను, పౌష్టికాహార లోపంతో మరాస్మస్ వ్యాధి కలిగిన పిల్లలు ఈ మూడు కేటగిరిల పిల్లలను గుర్తించి సరైన వైద్యం, పౌష్టికాహారం అందేలా చూడటంతో పాటు, వారి తల్లులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఒక్క పిల్లలకు విడివిడిగా గ్రోత్ చార్ట్ నిర్వహించాలని ఆదేశించారు. పుట్టుకతో తక్కువ బరువు కలిగిన పిల్లలు పాలు కోసం ఏడ్చిన ఏడకపోయినా ప్రతి రెండు గంటలకు ఒకసారి తల్లిపాలు ఇవ్వాలన్నారు. అలాగే జెనెటిక్ ప్రాబ్లం కాకుండా ఎత్తు, బరువు పెరగని పిల్లలను ప్రభుత్వ పిల్లల వైద్యులకు చూపించాలన్నారు. పిల్లలు నమోదు కచ్చితంగా జరగాలని, ఆడ, మగ పిల్లల వ్యత్యాసం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో కారణాలను విశ్లేషించడంతోపాటు, కారణం లేకుండా అబార్షన్లు ఏమైనా ఎక్కువ జరుగుతున్నాయా, ఆర్ఎంపీల పాత్ర ఏమైనా ఉందా అని ఆరా తీయాలన్నారు. అకారణంగా అబార్షన్లు నిర్వహిస్తే పి.సి.పి.ఎన్.డి.టి చట్టం ప్రకారం చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. గర్భిణీ మహిళలకు ఎర్లీ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని, గర్భం దాల్చిననాటి నుండే మెరుగైన వైద్య సహాయం అందించడానికి దోహద పడుతుందన్నారు. బిపి, షుగర్, కిడ్నీ తదితర వ్యాధులు ఉన్నవారికి అత్యంత జాగ్రత్తగా వైద్యం నిర్వహించడానికి అవకాశం ఉంటుందన్నారు. దీని ద్వారా మాతా, శిశు మరణాలను నిరోధించవచ్చు అన్నారు. వైద్య పరంగా డెలివరీ అయిన 40 రోజుల తర్వాత ఎవరైనా తల్లి మరణిస్తే మాతృ మరణంగా నమోదు చేయరని, ఐదారు నెలల వరకు అటువంటి తల్లులకు వైద్య సహాయాన్ని తప్పనిసరిగా పర్యవేక్షించాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశాలు అందిస్తున్న సేవలు కారణంగా చాలా కుటుంబాలు సంతోషంగా ఉంటున్నాయని కొనియాడారు. కొన్ని ఏరియా హాస్పిటల్స్ లో డెలివరీలు చాలా తక్కువగా ఉంటున్నాయని, ప్రభుత్వ ఆసుపత్రిలలో డెలివరీలు పెరగాలన్నారు. గర్భిణీలలో రక్తహీనత అనేది లేకుండా చూడాలని, సరైన పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యవంతమైన, తెలివిగల పిల్లలు పుడతారని, ఈ విషయాన్ని తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. ఇటీవల వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామం శివారు పంట పొలాల్లో ప్రసవించిన మహిళకు సకాలంలో వైద్య సేవలు అందించిన వైద్యాధికారిని, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కౌమార దశ ఆడపిల్లలకు కిశోరి వికాసం పేరిట నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను ఈనెల 20 వరకు కొనసాగించాలని, సిడిపిఓలు, సూపర్వైజర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆడపిల్లలకు పరిశుభ్రత, రక్తహీనత, తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ లకు ఆకర్షణలో జరిగే పొరపాటులను కూడా వివరించాలన్నారు. ప్రధానమంత్రి టిబి ముక్తభారత్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, దీనిలో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి సరైన సమయంలో వైద్య సహాయాన్ని, పౌష్టికాహారం తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతా బాయి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, డిఐఓ డాక్టర్ దేవ సుధాలక్ష్మి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి శ్రవణ్, డిపిఎంఓ సిహెచ్ ధనలక్ష్మి, ఏవో డాక్టర్ సిహెచ్ భావన, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ క్రాంతి, ఎస్.ఓ ప్రసాద్, మెడికల్ అధికారులు, సూపర్వైజర్లు, సిడిపిఓలు, ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 6 నుండి జిల్లాలో మెగా డీఎస్సీ పరీక్షలు

**ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి:జిల్లా కలెక్టర్ చదరవాడ నాగరాణి**







భీమవరం జూన్ 4 శ్రీచక్ర ఈనెల 6వ తేదీ అనగా గురువారం నుండి జిల్లాలో నిర్వహించనున్న మెగా డీఎస్సీ ఉపాధ్యాయ నియామక పరీక్షలపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జూన్ 6వ తేదీ నుండి జూన్ 30 వరకు 23 రోజులు పాటు ఐదు సెంటర్లలో కంప్యూటర్ బేస్డ్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఈ పరీక్షలకు 16,634 మంది హాజరుకానున్నారని, మూడు సెషన్స్ లో పరీక్షల నిర్వహణ ఉంటుందన్నారు. సబ్జెక్టుల వారీగా మొదటి సెషన్ ఉ.9.00 గం.ల నుండి మరియు ఉ.9.30 గం.ల నుండి ప్రారంభమై మ.12.00 గంటలకు ముగుస్తుందని, రెండవ సెషన్ మ.2.00 గం.ల నుండి మరియు 2:30 గం.ల నుండి ప్రారంభమై సా.5.00 గం.లకు ముగుస్తుందని, మూడవ సెషన్ సా.4.00 గం.ల నుండి 5.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భీమవరం డిఎన్ఆర్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, దంతులూరు నారాయణరాజు కాలేజీ, తాడేపల్లిగూడెం శ్రీ వాసవి ఇంజనీరింగ్ కాలేజీ, శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగ్, నరసాపురంలో స్వర్ణాంధ్ర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో మొత్తం ఐదు సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షల నిర్వహణకు పదిమంది డిపార్ట్మెంటల్ అధికారులను, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీస్ శాఖ 5 సెంటర్ల నందు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, 100 మీటర్ల పరిధిలోని జిరాక్స్ సెంటర్లను కూడా మూసి ఉంచాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఫ్లయింగ్ స్క్వాడ్లకు అవసరమైన వాహనాలను సమకూర్చాలని రవాణా శాఖకు తెలిపారు. పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, సెంటర్ల యాజమాన్యంతో మాట్లాడి జనరేటర్ లను కూడా ఏర్పాటు చేయించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బందికి విధులను కేటాయించి అవసరమైన మందులను, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ ను సిద్ధంగా ఉంచాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్యం నిర్వహణ, త్రాగునీటి వసతి ఏర్పాటుకు మున్సిపల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల సమయానికి ముందు, తర్వాత ఆర్టీసీ బస్సులు తిరిగేలా ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఏ విధమైన లోటుపాట్లను ఉపేక్షించేది లేదని గట్టిగా హెచ్చరించారు. ఏ విధమైన ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుదని స్పష్టం చేశారు. హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ , డ్రైవింగ్ లైసెన్స్, తదితర ఏదో ఒక ఫోటో ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. పరీక్షల నిర్వహణలో పాల్గొనే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. తప్పులు సరిదిద్దుకొనే అవకాశం ఉంది డిఎస్సి హాల్టిక్కెట్లో ఏమైనా తప్పులు నమోదై ఉంటే సరిదిద్దుకొనే అవకాశం ఉందని, వాటికోసం అభ్యర్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ సూచించారు. ఏదైతే తప్పు నమోదయ్యిందో, దానికి సంబంధించిన ఒరిజనల్ సర్టిఫికేట్ ను చూపించి, ధృవీకరించిన దాని జెరాక్స్ కాపీని అందజేసి, పరీక్షా కేంద్రంవద్దే సరిచేసుకోవచ్చునని చెప్పారు. తప్పులు సరిచేయించుకొనేవారు గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద గుమిగూడం ఉండరాదు అన్నారు. పూర్తిగా తనిఖీని అనంతరమే పరీక్ష కేంద్రం లోనికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. నిబంధనలు మీరి ఎవరైనా వ్యవహరిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, డిఇఓ ఇ.నారాయణ, అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ ఎన్.సత్యనారాయణ, విద్యుత్ శాఖ ఎస్.ఇ ఎ.రఘునాథ్ బాబు, భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయం అధికారులు, వైద్యశాఖ, రవాణా శాఖ అధికారులు, హెడ్మాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు. ........



# స్పోర్ట్స్ న్యూస్

# బుడ్డోడికి ప్రత్యేక బహుమతి.. దాని వల్ల అతనికి నష్టమే!

ఐపీఎల్ 2025 ఇప్పుడు ముగిసింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య మంగళవారం రాత్రి ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఫైనల్ మ్యాచ్‌లో ఆర్సీబీ 6 పరుగుల తేడాతో గెలిచి మొదటి ఐపీఎల్ టైటిల్‌ను తమ ఖాతాలో వేసుకుంది. దీని కోసం ఆర్సీబీ జట్టు, అభిమానులు 18 ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. ఈ సీజన్‌లో చాలా మంది యువ అన్‌క్యాప్డ్ ఆటగాళ్లు తమ అద్భుతమైన ప్రదర్శనతో అందరి హృదయాలను గెలుచుకున్నారు. వారిలో ఒకడు రాజస్థాన్ రాయల్స్ జట్టుకు చెందిన వైభవ్ సూర్యవంశీ. ఈ 14 ఏళ్ల యువ ఆటగాడు తన తొలి ఐపీఎల్ సీజన్‌లోనే స్టార్ బౌలర్ల బౌలింగ్‌లో సిక్సర్లను బాదాడు. దీని కారణంగా వైభవ్ సూర్యవంశీకి ప్రత్యేక బహుమతి కూడా లభించింది. అయితే ప్రస్తుతానికి ఈ ప్రత్యేక బహుమతిని ఉపయోగిస్తే వైభవ్ సూర్యవంశీ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి రావచ్చు.ఐపీఎల్ 2025లో వేగంగా బ్యాటింగ్ చేస్తూ వైభవ్ సూర్యవంశీ 7 మ్యాచ్‌ల్లో 252 పరుగులు చేశాడు. ఇందులో తుఫాను సెంచరీ కూడా ఉంది. ఈ సమయంలో వైభవ్ స్ట్రైక్ రేట్ 206.55గా ఉంది. ఈ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ 122 బంతులు ఎదుర్కొని 24 సిక్సర్లు, 18 ఫోర్లు కొట్టాడు. దీనికి గానూ వైభవ్ సూర్యవంశీకి స్ట్రైకర్ ఆఫ్ ది సీజన్ అవార్డు లభించింది. అవార్డుతో పాటు వైభవ్‌కు బహుమతిగా టాటా కర్వ్ కారు కూడా లభించింది. అయితే వైభవ్ ఈ కారును స్వయంగా నడపలేడు. వైభవ్ వయస్సు 14 సంవత్సరాలు. అతని చిన్న వయస్సు కారణంగా అతను దానిని నడపలేడు.




భారత్‌లో కారు నడపడానికి వయస్సు 18 సంవత్సరాలు ఉండాలి. దీని కోసం వైభవ్ 4 సంవత్సరాలు వేచి ఉండాలి.ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసి 190 పరుగులు చేసింది. ఆ తర్వాత పంజాబ్ కింగ్స్ జట్టు 20 ఓవర్లలో 184 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆర్సీబీ 6 పరుగుల తేడాతో మ్యాచ్‌ను గెలుచుకుంది. ఆర్సీబీ తరఫున కృనాల్ పాండ్యా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కృనాల్ పాండ్యా 4 ఓవర్లలో కేవలం 17 పరుగులకు 2 వికెట్లు పడగొట్టాడు. మరోవైపు పంజాబ్ కింగ్స్ జట్టును గెలిపించడానికి శశాంక్ సింగ్ చాలా ప్రయత్నించాడు. చివరి ఓవర్లో పంజాబ్ గెలవడానికి 30 పరుగులు అవసరం కాగా.. జోష్ హేజిల్‌వుడ్ వేసిన ఓవర్‌లో శశాంక్ సింగ్ 24 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో శశాంక్ సింగ్ 30 బంతుల్లో 60 పరుగులు చేసి తుఫాను ఇన్నింగ్స్ ఆడాడు. కానీ పంజాబ్ జట్టును గెలిపించలేకపోయాడు.

# అతని వల్లే ఈ ఓటమి: శ్రేయస్ అయ్యర్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) స్టార్ స్పిన్నర్ కృనాల్ పాండ్యా అసాధారణ బౌలింగ్ ప్రదర్శనతో తమ ఓటమిని శాసించాడని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. ఈ ఓటమి తీవ్ర నిరాశకు గురిచేసిందని చెప్పాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా మంగళవారం ఆర్సీబీతో జరిగిన ఫైనల్లో పంజాబ్ కింగ్స్ 6 పరుగుల తేడాతో ఓటమిపాలై తృటిలో టైటిల్ చేజార్చుకుంది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన శ్రేయస్ అయ్యర్.. ఫైనల్లో ఓడినా తమ ఆటగాళ్లంతా మెరుగైన ప్రదర్శన చేశారని కొనియాడాడు.'నిజాయితీగా చెప్పాలంటే ఈ ఓటమి తీవ్ర నిరాశకు గురి చేసింది. ఫైనల్లో ఓడినా మా కుర్రాళ్ళు సందర్భానికి తగినట్లుగా ఆడారు. ఈ మ్యాచ్‌లో ఓడాల్సింది కాదేమో కానీ సపోర్ట్ స్టాఫ్, టీమ్ మేనేజ్‌మెంట్‌తో పాటు మా విజయాల్లో భాగమైన ప్రతీ ఒక్కరికి క్రెడిట్ ఇవ్వాలి. గత మ్యాచ్ నేపథ్యంలో 200 పరుగుల లక్ష్యం సులువు అనుకున్నాం. కానీ ఆర్సీబీ బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. ముఖ్యంగా కృనాల్ పాండ్యా అసాధారణ ప్రదర్శనతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అతని అనుభవాన్ని ఉపయోగించి బౌలింగ్ చేశాడు.ఎఖఒ 2025: చరిత్ర సృష్టించిన కృనాల్ పాండ్యా!"ఎఖఒ 2025: చరిత్ర సృష్టించిన కృనాల్ పాండ్యా!"మా జట్టులోని ప్రతీ ఆటగాడు రాణించాడు. వారి ప్రదర్శన పట్ల నేను చాలా గర్వపడుతున్నాను. మా జట్టులో చాలా మంది కుర్రాళ్లు తొలి సీజన్ ఆడారు. అయినా వారు ఫియర్‌లెస్ గేమ్ ఆడారు. వారు లేకుంటే మేం ఇక్కడి వరకు వచ్చేవాళ్లం కాదు. వారికి అభినందనలు. వచ్చే ఏడాది టైటిల్ గెలిచే ప్రయత్నం చేస్తాం. మేము ప్రతి మ్యాచ్‌కు గెలుస్తామనే నమ్మకంతో బరిలోకి దిగాం. వచ్చే ఏడాది కూడా ఇదే తరహా ప్రదర్శన చేసేందుకు ప్రయత్నిస్తాం.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 190 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ(35 బంతుల్లో 3 ఫోర్లతో 43) టాప్ స్కోరర్‌గా నిలవగా.. మయాంక్ అగర్వాల్(24), రజత్ పటీదార్(26), లివింగ్ స్టోన్(25), జితేష్ శర్మ(24) పర్వాలేదనిపించారు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్(3/40), కైల్ జెమిసన్(3/48) మూడేసి వికెట్లు తీయగా.. అజ్మతుల్లా ఒమర్జాయ్, విజయ్ కుమార్ వైశాఖ్, యుజ్వేంద్ర చాహల్ తలో వికెట్ తీసారు.




# చరిత్ర సృష్టించిన కృనాల్ పాండ్యా!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) స్టార్ ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా చరిత్ర సృష్టించాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఫైనల్స్‌లో రెండు సార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న ఏకైక ప్లేయర్‌గా నిలిచాడు. మరే ఆటగాడు ఈ ఫీట్ సాధించలేదు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో మంగళవారం జరిగిన ఫైనల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో 18 ఏళ్ల టైటిల్ నిరీక్షణకు తెరదించింది. ఈ కీలక ఫైనల్లో కృనాల్ పాండ్యా (2/17) అసాధారణ బౌలింగ్ ప్రదర్శనతో ఆర్సీబీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో అతనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.కృనాల్ పాండ్యాకు ఇది నాలుగో ఐపీఎల్ టైటిల్. గతంలో అతను ముంబై ఇండియన్స్ తరఫున మూడు టైటిల్స్ అందుకున్నాడు. 2017, 2019 సీజన్లతో పాటు 2020 సీజన్లలో ముంబై తరఫున కృనాల్ పాండ్యా టైటిల్ అందుకున్నాడు. ఐపీఎల్ 2017 ఫైనల్లో కృనాల్ పాండ్యా(38 బంతుల్లో 47) అసాధారణ బ్యాటింగ్‌తో ముంబై ఇండియన్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే మరే ఆటగాడు కూడా రెండు ఫైనల్స్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అందుకోలేదు.ఐపీఎల్ 2016లో ముంబై తరఫున అరంగేట్రం చేసిన కృనాల్ పాండ్యా 2021 వరకు ఆ జట్టులో కొనసాగాడు. ఐపీఎల్ 2022 మెగా వేలంలో లక్నో సూపర్ జెయింట్స్‌కు మారిన అతను గతేడాది వరకు ఆ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో కృనాల్ పాండ్యాను ఆర్సీబీ రూ. 5.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ సీజన్‌లో కృనాల్ పాండ్యా అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. బ్యాటింగ్‌లో విఫలమైనా.. బౌలింగ్‌లో దుమ్మురేపాడు. 15 మ్యాచ్‌ల్లో 8.24 ఎకానమీతో 17 వికెట్లు తీసాడు.ఫైనల్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 190 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ(35 బంతుల్లో 3 ఫోర్లతో 43) టాప్ స్కోరర్‌గా నిలవగా.. మయాంక్ అగర్వాల్(24), రజత్ పటీదార్(26), లివింగ్ స్టోన్(25), జితేష్ శర్మ(24) పర్వాలేదనిపించారు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్(3/40), కైల్ జెమిసన్(3/48) మూడేసి వికెట్లు తీయగా.. అజ్మతుల్లా ఒమర్జాయ్, విజయ్ కుమార్ వైశాఖ్, యుజ్వేంద్ర చాహల్ తలో వికెట్ తీసారు.అనంతరం 20 ఓవర్లలో పంజాబ్ కింగ్స్ 7 వికెట్లకు 184 పరుగులే చేసి ఓటమిపాలైంది. శశాంక్ సింగ్(29 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో 61 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించినా ఫలితం లేకపోయింది. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్(2/38), కృనాల్ పాండ్యా(2/17) రెండేసి వికెట్లు తీయగా.. జోష్ హజెల్ వుడ్, రొమారియో షెపర్డ్ తలో వికెట్ తీసారు. శ్రేయస్ అయ్యర్(1) వైఫల్యం ఆర్సీబీకి కలిసొచ్చింది.



# స్టార్ జోడీకి చుక్కెదురు.. కరుణాకరన్, ఆద్య ముందంజ



ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత షట్లర్లు సత్తా చాటుతున్నారు. సింగిల్స్‌లో సింధు, డబుల్స్‌లో సాత్విక్ జోడీలు ముందంజ వేయగా.. మిక్స్‌డ్ డబుల్స్‌లో సతీశ్ కుమార్ కరుణాకరన్  ఆద్యా వరియత్  ద్వయం సైతం అదరగొట్టింది. అలవోకగా రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది. అయితే.. ఇదే విభాగంలో పోటీపడిన భారత క్రీడాకారులు తొలి రౌండ్‌లోనే ఓటమితో ఇంటిదారి పట్టారు.ఇండోనేషియా ఓపెన్‌లో కరుణాకరన్ ? ఆద్యా వరియత్ జోడీకి తొలి రౌండ్‌లో కఠిన ప్రత్యర్థి ఎదురైంది. అయినా సరే పట్టుదలగా ఆడిన భారత మిక్స్‌డ్ జంట చైనీస్ తైపీకి చెందిన యె హాంగ్ వీ, నికొలె గొంజలెస్ చాన్ ద్వయాన్ని మట్టికరిపించింది. ఉత్కంఠగా సాగిన పోరులో 15-21తో తొలి సెట్‌లో ఓడినా ఒత్తిడికి లోనవ్వలేదు కరుణాకరన్, ఆద్యా. 45 నిమిషాల పాటు నువ్వానేనా అన్నట్టు జరిగిన మ్యాచ్‌లో భారత రాకెట్ ద్వయం 21-16, 21-17తో చివరి రెండు సెట్లలో ప్రత్యర్థి ఆట కట్టించింది.మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్ కపూర్ ? రుత్తికా శివానీ గద్దే జోడీకి మాత్రం నిరాశే మిగిలింది. యుచీ షిమొగమి, సయక హ్వబర(జపాన్) చేతిలో భారత ద్వయం 14-21, 9-21 చిత్తుగా ఓడిపోయింది. అశిత్ సూర్య ? అమృత ప్రముతేశ్ జోడీకి సైతం మొదటి రౌండ్‌లోనే చుక్కెదురైంది. ఫేవరెట్ అయిన ధ్రువ్ కపిల ? తనీషా క్రాస్టో ద్వయం కూడా ముందంజ వేయలేకపోయింది. సెకండ్ సీడ్ టాంగ్ జీ చెన్, ఈ వీ తోహ్(మలేషియా)లకు కనీసం పోటీ ఇవ్వలేక మ్యాచ్‌ను చేజార్చుకుంది.

# ఆర్సీబీ ఎఫెక్ట్.. కర్నాటకలో ఒక్క రోజే 157 కోట్ల మద్యం అమ్మకాలు



బెంగుళూరు: ఈ యేటి ఐపీఎల్‌ను బెంగుళూరు జట్టు గెలిచిన విషయం తెలిసిందే. ఫైనల్లో పంజాబ్‌పై ఆర్సీబీ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. అయితే ఆ సందర్భాన్ని కర్నాటక ప్రజలు తెగ ఎంజాయ్ చేశారు. మద్యం తాగే క్రికెట్ అభిమానులు అయితే.. ఫుల్ జోష్‌తో నిండిపోయారు. మంళవారం ఒక్క రోజే కర్నాటకలో అత్యధిక స్థాయిలో మద్యం అమ్ముడుపోయింది. లిక్కర్ సేల్స్ ద్వారా 157 కోట్లు ఆర్జించారు. జూన్ 3వ తేదీన ఒక్క రోజే సుమారు 1.48 లక్షల బీరు బాక్సులు అమ్ముడుపోయినట్లు తెలుస్తోంది. ఆ మద్యం అమ్మకాల ద్వారా సుమారు 30.66 కోట్ల ఆదాయం వచ్చింది. దీంతో పాటు ఇతర మద్యం బాటిళ్ల అమ్మకాలు కూడా జోరుగా సాగాయి. బీర్లు కాకుండా ఇతర బాటిళ్లను సుమారు 1.28 లక్షల బాక్సుల సీసాలు వినియోగించినట్లు తెలుస్తోంది. వాటి మొత్తం విలువ సుమారు 127.88 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు.గత ఏడాది ఇదే రోజున కర్నాటకలో కేవలం 0.36 లక్షల బీరు బాక్సులు మాత్రమే అమ్ముడుపోయాయి. అప్పుడు కేవలం 6.29 కోట్ల ఆదాయం వచ్చింది. ఈసారి జూన్ మూడవ తేదీన కేవలం బీర్ల అమ్మకాలతో సుమారు 30.66 కోట్ల ఆదాయం వచ్చింది. ఆల్కాహాల్ స్పిరిట్స్ సేల్ ద్వారా గత ఏడాది ఇదే రోజున 19.41 కోట్ల ఆదాయం వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం ఒక్క రోజే లిక్కర్ సేల్స్ ద్వారా సుమారు 157.94 కోట్లను ఆర్జించింది. గత ఏడాది జూన్ 3వ తేదీన అన్ని రకాల ఆదాయం మొత్తం కేవలం 25 కోట్లు మాత్రమే. అంటే ఈసారి ఒక్క రోజే 132.24 కోట్ల ఆదాయాన్ని అధికంగా ఆర్జించినట్లు తెలుస్తోంది.

# చరిత్ర సృష్టించిన ఆర్‌సీబీ.. ఈ ఒక్క ఏడాదే ఎన్నో ఆల్‌టైమ్ రికార్డ్స్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) కల నెరవేరింది. 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ తొలి ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఫైనల్లో సమష్టిగా రాణించిన ఆర్‌సీబీ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో విరాట్ కోహ్లీ అలుపెరగని కృషికి ఎట్టకేలకు ఫలితం దక్కింది. కోట్లాది మంది అభిమానుల బెంగ తీరింది. ఎంత మంచి జట్టుతో ఆడినా.. ఎంత మంది మేటి ఆటగాళ్లతో బరిలో నిలిచినా దక్కని టైటిల్.. 18వ ప్రయత్నంలో ఆర్‌సీబీ ఒడిలోకి వచ్చి చేరింది. టైటిల్‌తో పాటు ఈ సీజన్‌లో ఆర్‌సీబీ అనేక అరుదైన ఘనతలను సొంతం చేసుకుంది.

18 ఏళ్ల తర్వాత ఆర్‌సీబీకి టైటిల్

9 ఏళ్ల తర్వాత ఆర్‌సీబీ ఫైనల్‌కు చేరుకుంది

ఆర్‌సీబీ చరిత్రలోనే అత్యధిక పరుగుల(228) లక్ష్యాన్ని చేధించింది.

9 ఏళ్ల తర్వాత పాయింట్స్ టేబుల్‌లో టాప్-2లో నిలిచింది.

17 ఏళ్ల తర్వాత చెన్నైలోని చెపాక్ మైదానంలో ఆర్‌సీబీ విజయం సాధించింది.



10 ఏళ్ల తర్వాత వాంఖడేలో ముంబై ఇండియన్స్‌ను ఆర్‌సీబీ ఓడించింది.

7 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఆర్‌సీబీ ఓడించింది.

6 ఏళ్ల తర్వాత ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై ఆర్‌సీబీ విజయం సాధించింది.

ఐపీఎల్ చరిత్రలోనే తొలిసారి చెన్నై సూపర్ కింగ్స్‌ను రెండు లీగ్ మ్యాచ్‌ల్లో ఆర్‌సీబీ ఓడించింది

లీగ్ దశలో ఇతర మైదానల్లో జరిగిన అన్ని మ్యాచ్‌ల్లో విజయం సాధించిన జట్టుగాను ఆర్‌సీబీ నిలిచింది.

చెపాక్‌లో సీఎస్‌కేపై 50 పరుగుల భారీ తేడాతో ఆర్‌సీబీ విజయం సాధించింది.

ఐపీఎల్ చరిత్రలోనే తొలిసారిగా ఆర్‌సీబీ జట్టులోని 10 మంది ఆటగాళ్లు 50+ పరుగులు సాధించారు.

తొలిసారిగా ఒకే సీజన్‌లో 9 మంది ఆర్‌సీబీ ఆటగాళ్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్నారు.

ఐపీఎల్ ప్లే ఆఫ్స్‌లో ప్రత్యర్థి జట్టును 15 ఓవర్లలోపే ఆలౌట్ చేసిన జట్టుగా ఆర్‌సీబీ నిలిచింది.

ప్లే ఆఫ్స్‌లో అత్యంత వేగంగా(10 ఓవర్లలోపు) లక్ష్యాన్ని చేధించిన జట్టుగానూ ఆర్‌సీబీ రికార్డ్ సాధించింది.

ఐపీఎల్ చరిత్రలోనే తొలిసారి ఒక జట్టు(పంజాబ్ కింగ్స్)ను ఆర్‌సీబీ మూడు సార్లు ఓడించింది.

ఐపీఎల్ చరిత్రలోనే ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లో తొలిసారి టాప్-7 బ్యాటర్లు 15 ప్లస్ రన్స్ చేశారు.

# తిన్న తర్వాత కూడా ఆకలిగా ఉందా.. ఎందుకో తెలుసుకోండి..



మన ఆరోగ్యం మనం తినే ఆహారంపై ఆధారపడి ఉంటుంది. కొంతమంది ఎప్పుడు ఆకలి వేస్తే అప్పుడు తింటారు. ఇంకొంత మంది టైం ప్రకారం తింటారు. ఇలా రోజుకు రెండు లేదా మూడు సార్లు తినే వారు ఉన్నారు. అయితే, కొన్నిసార్లు ఎంత తిన్నా కూడా కడుపు నిండదు. ఎంత తిన్నా ఇంకా తినాలని అనిపిస్తుంది. మీకు కూడా ఇలానే అనిపిస్తే, శరీరంలో ఏదో ఒక సమస్య ఉందని అర్థం. భోజనం తిన్న తర్వాత కూడా ఇంకా ఆకలిగా అనిపిస్తే దాని వెనుక 5 కారణాలు ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..ప్రోటీన్, ఫైబర్ లేకపోవడం శరీరంలో ప్రోటీన్, ఫైబర్ వంటి పోషకాలు లేకపోవడం వల్ల ఎంత తిన్నా కూడా మీకు ఇంకా తినాలని అనిపిస్తుంది. ఈ రెండు కడుపు చాలా సేపు నిండినట్లు అనిపించేలా చేస్తాయి. అనవసరమైన ఆకలి కోరికల నుండి మీకు విముక్తిని కలిగిస్తాయి. ఇవి లేకపోవడం వల్ల మీకు పదే పదే ఆకలి వేస్తుంది. అందువల్ల, మీ భోజనంలో కచ్చితంగా ప్రోటీన్, ఫైబర్ వంటి పోషక ఆహారాలు ఉండేలా చూసుకోండి. ఈ రెండు పోషకాలు ఆకలిని నివారించడంలో సహాయపడుతాయి.నీటి కొరత కడుపు నిండా భోజనం చేసిన తర్వాత కూడా మీకు ఆకలిగా అనిపిస్తే, మీ శరీరంలో నీటి కొరత ఉందని అర్థం. కాబట్టి, రోజుకు 8 గ్లాసుల నీరు తాగండి. తినేటప్పుడు కొంచెం నీరు కూడా తాగండి.రక్తంలో చక్కెర స్థాయి ఎక్కువగా ఉండటం భోజనం చేసిన తర్వాత కూడా ఆకలిగా అనిపిస్తే, అది రక్తంలో చక్కెర స్థాయి ఎక్కువగా ఉండటం వల్ల కావచ్చు. మీరు డయాబెటిక్ లేదా ప్రీ-డయాబెటిక్ అయితే మీ రక్తంలో చక్కెరను క్రమం తప్పకుండా చెక్ చేసుకోని తగిన జాగ్రత్తలు తీసుకోండి.త్వరగా తినే అలవాటు మీకు త్వరగా ఆహారం తినే అలవాటు ఉంటే ఆ అలవాటు మంచిది కాదు. ఆహారాన్ని మీ నోటిలో బాగా నమిలి, ఆపై మింగండి. ఇలా చేస్తే తిన్న వెంటనే మీకు ఆకలిగా అనిపించకుండా ఉంటుంది.కేలరీలు తీసుకోకపోతే ఆహారంలో సరైన మొత్తంలో కేలరీలు తీసుకోకపోతే, తిన్న తర్వాత కూడా మీకు ఆకలిగా అనిపిస్తుంది. మీ శరీరం కూడా బలహీనంగా మారవచ్చు. మీరు వ్యాయమం ఎక్కువగా చేస్తుంటే దానికి తగ్గట్టు కేలరీలు కూడా తీసుకోవాలి.ఈ అలవాట్లను అలవాటు చేసుకోండిప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉండే ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోండి.రోజంతా పుష్కలంగా నీరు తాగండి.మధ్యాహ్న భోజనంలో పోషకమైన ఆహారం తీసుకోండి.నెమ్మదిగా తినండి, ఆహారాన్ని బాగా నమలండి.అనవసరమైన ఒత్తిడిని నివారించండి.రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించండి.ప్రతిరోజూ 8 గంటలు ప్రశాంతంగా నిద్రపోండి.మీకు ఆకలిగా అనిపించినప్పుడు ఆరోగ్యకరమైన స్నాక్స్ తినండి


# రోజూకు రెండు గుడ్లు తింటే ఏం జరుగుతుంది..

గుడ్లు చాలా ఆరోగ్యకరమైనవి. వీటిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఒక గుడ్డులో దాదాపు 70 కేలరీలు, 6 గ్రాముల ప్రోటీన్, 5 గ్రాముల కొవ్వు, విటమిన్ ఎ, డి, బి 12, రిబోఫ్లేవిన్, ఫోలేట్, ఫాస్పరస్ వంటి ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. మెదడు ఆరోగ్యానికి కీలకమైన కోలిన్‌ను కూడా అందిస్తాయి. అయితే, రోజుకు ఎన్ని గుడ్లు తినాలి? రోజుకు రెండు గుడ్లు తింటే ఆరోగ్యానికి మంచిదేనా? ఈ విషయాలపై నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు తెలుసుకుందాం..ప్రోటీన్ గుడ్లు ప్రోటీన్‌కు మూలం. ఒక గుడ్డులో దాదాపు 6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఈ ప్రోటీన్ మీ శరీర కణజాలాలను నిర్మించడానికి, మరమ్మత్తు చేయడానికి అవసరమైన అన్ని అమైనో ఆమ్లాలను అందిస్తుంది. ప్రతిరోజూ రెండు గుడ్లు తినడం వల్ల ప్రోటీన్ లభిస్తుందని ఇది కండరాల పెరుగుదలకు ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు.గుండె ఆరోగ్యం గుండె ఆరోగ్యానికి గుడ్లు ప్రయోజనకరంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. రోజుకు రెండు గుడ్లు తినడం వల్ల గుండె వ్యాధులు, పక్షవాతం వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని చెబుతున్నారు. గుడ్డులోని పోషకాలు, ముఖ్యంగా కోలిన్, గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. అయితే, గుండె సమస్యతో బాధపడేవారు గడ్డులోని సోనాని తినడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు.కంటి ఆరోగ్య ప్రయోజనాలు గుడ్లలోని పచ్చసొనలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు రెటీనాలో పేరుకుపోయి మీ కళ్ళను హానికరమైన నీలి కాంతి నుండి రక్షించడంలో సహాయపడతాయి. గుడ్లు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కంటి



వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది.బరువు నిర్వహణ బరువు తగ్గడానికి గుడ్లు తినడం మంచిదని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే గుడ్లు ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడతాయి. గుడ్లు తక్కువ కేలరీలతో ఉంటాయి. అందువల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువగా తినకుండా నియంత్రిస్తుంది.ఎముకల ఆరోగ్యం గుడ్లలో ఎముకల ఆరోగ్యానికి అవసరమైన విటమిన్ డి ఉంటుంది. బలమైన ఎముకలు, దంతాలను నిర్వహించడానికి అవసరమైన ఖనిజమైన కాల్షియంను మీ శరీరం గ్రహించడానికి విటమిన్ డి సహాయపడుతుంది. రోజూ గుడ్లు తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, రెండు కంటే ఎక్కువగా తినడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు.

# సిగరెట్ కంటే చాక్లెట్స్ వెరీ డేంజర్..



ఒక అధ్యయనంలో తేలింది. మీరు నిరంతరం చాక్లెట్ లేదా తీపి పదార్థాలు తీసుకుంటుంటే అది మీకు సిగరెట్ కంటే ప్రమాదకరం కావచ్చని నిపుణులు చెబుతున్నారు.



చాక్లెట్, సిగరెట్ ఈ రెండింటినీ విపరీతంగా ఇష్టపడేవారు చాలా మంది ఉన్నారు. ఈ రెండూ కూడా ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని తెలిసినా కూడా వీటిని వదులుకోరు. అయితే, ఈ రెండింటిలో ఏది అత్యంత హానికరమో మీకు తెలుసా? చాలా మంది వీటిని తీసుకుంటే ఏమీ కాదులే అనే ధీమాతో ఉంటారు. అయితే, ఇది ఆరోగ్యానికి చాలా హానికరమని నిపుణులు చెబుతున్నారు.అ ధూమపానానికి తప్పదు భారీ మూల్యం.. పొగ తాగకండి..అంటూ ప్రభుత్వం ఎన్ని ప్రకటనలు ఇచ్చినా సరే కొంతమంది మాత్రం మేమింతే అన్నట్లుగా ప్రవర్తిస్తారు. ముఖ్యంగా యువత ఫ్యాషన్ అంటూ అదే పనిగా సిగరెట్లు కాల్చుతారు. ఇక చాక్లెట్ విషయానికి వస్తే చిన్న పిల్లలు మొదలు పెద్దల వరకు వీటిని చాలా ఇష్టంగా తింటారు. వీటిని మితంగా తీసుకుంటే పర్వలేదు కానీ ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్య సమస్యలు తప్పవని నిపుణులు చెబుతున్నారు. కొంత మంది మాత్రం వీటిని అదే పనిగా తినడానికి ఇష్టపడతారు.సిగరెట్, చాక్లెట్ ఈ రెండింటికీ మార్కెట్లో డిమాండ్ ఎక్కువ. ఈ రెండూ కూడా ఆరోగ్యానికి ప్రమాదకరమని తెలిసినా కూడా వీటిని వదులుకోరు. అయితే, ఈ రెండింటిలో ఏది అత్యంత హానికరమో మీకు తెలుసా? చాలా మంది వీటిని తీసుకుంటే ఏమీ కాదులేనన్న ధీమాతో ఉంటారు. అయితే, ఇది ఆరోగ్యానికి చాలా హానికరమని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యానికి ఎంత ప్రమాదకరమో ? ఏది ఎక్కువ హాని కలిగిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం..సిగరెట్లు లేదా చాక్లెట్మనం రోజూ ఐస్ క్రీం, చాక్లెట్, క్యాండీ, బిస్కెట్లు, అనేక ఇతర వస్తువులను తీసుకుంటాము, వాటిలో ఏదో ఒక విధంగా చక్కెర కలుపుతారు. చక్కెర రెండు రకాలు, ఒకటి సహజ చక్కెర, ఇది పండ్లు, పాల ఉత్పత్తులలో లభిస్తుంది. ఇది శరీరానికి ఎటువంటి సమస్యను కలిగించదు కానీ ఆహార పదార్థాలలో కలిపిన చక్కెర మన ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. దీని కారణంగా మీ ఆరోగ్యం వేగంగా క్షీణిస్తుంది. మీరు క్రమంగా చక్కెరకు బానిసలవుతారు. ఇది సిగరెట్ల కంటే ప్రమాదకరమైనది. కొకైన్ బానిసలు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులయ్యే విధంగానే ఊబకాయం ఉన్నవారు జంక్ ఫుడ్ పట్ల ఆకర్షితులవుతారని

# ఉదయం టీ, పాలకు బదులుగా.. ఈ 4 పానీయాలు తాగితే సూపర్ బెనిఫిట్స్

చాలా మంది ఉదయం నిద్ర లేచిన వెంటనే టీ, కాఫీ, పాలు ఎక్కువగా తీసుకుంటారు. అయితే, వాటికి బదులుగా ఈ 4 పానీయాలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వీటిని తీసుకోవడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని చెబుతున్నారు. ఆ పానీయాలు ఏంటో, వాటిని ఎలా చేస్తారో ఇప్పుడు తెలుసుకుందాం..గోరువెచ్చని నిమ్మకాయ నీరుఉదయం గోరువెచ్చని నిమ్మకాయ నీటితో రోజు ప్రారంభిస్తే చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఉదయాన్నే దీన్ని తాగడం వల్ల శరీరం విషాన్ని తొలగిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుందని నిపుణులు అంటున్నారు.మెంతి నీరుమెంతులను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం ఖాళీ కడుపుతో ఆ



నీటిని తాగితే ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ పానీయం రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుందని సూచిస్తున్నారు.ఉసిరికాయ జ్యూస్ ఉసిరికాయ విటమిన్ సి కి మంచి మూలం. ఉదయం దీనిని తాగడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఉదయాన్నే ఉసిరికాయ రసం తాగడం వల్ల జుట్టు, చర్మం, కళ్ళకు మంచిది. దీనితో పాటు ఇది కాలేయాన్ని నిర్విషీకరణ చేస్తుంది. అంతేకాకుండా, రోగనిరోధక శక్తిని పెంచుతుంది.జీలకర్ర నీరు ఒక చెంచా జీలకర్రను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం మరిగించి తాగాలి. ఈ పానీయం కడుపు ఉబ్బరం, గ్యాస్‌ను తగ్గిస్తుంది. దీనితో పాటు ఇది జీవక్రియను మెరుగుపరుస్తుంది.

# ఎక్కువగా ప్రోటీన్ షేక్ తాగుతున్నారా.. జాగ్రత్త..



జిమ్‌కు వెళ్లేవారు చాలా మంది ప్రోటీన్ షేక్స్ తాగుతారు. ప్రోటీన్ షేక్స్ అనేది ప్రోటీన్ పౌడర్, పాలు లేదా ఇతర ద్రవాలతో కలిపి తయారు చేసే ఒక పానీయం. ఇవి సాధారణంగా జిమ్ వ్యాయామం చేసేవారు, కండరాలను పెంచాలనుకునేవారు, బరువు తగ్గాలనుకునేవారు తీసుకుంటారు. అయితే, ప్రతి రోజూ ప్రోటీన్ షేక్స్ తాగే అలవాటు మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే క్రమం తప్పకుండా ప్రోటీన్ షేక్స్ తాగే అలవాటు పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని ఇటీవల ఒక అధ్యయనం వెల్లడించింది.పెరుగు, ప్రోటీన్ షేక్స్ సాధారణంగా ఆరోగ్యకరమైనవే కానీ కొత్త పరిశోధనలో వాటిలో ఎమల్సిఫైయర్లు అనే అంశాలు ఉన్నాయని తేలింది. ఇవి చాలా హానికరం. పేగుల్లో ఉండే మంచి బ్యాక్టీరియాకు హాని కలిగిస్తాయని వైద్యులు గుర్తించారు. ఇది పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని, దీర్ఘకాలిక వాపు పెద్దప్రేగు క్యాన్సర్‌కు కారణమవుతుందని, యువతలో క్యాన్సర్ కేసులు పెరగడానికి ఇది ఒక ప్రధాన కారణమని భావిస్తున్నారు.ఎమల్సిఫైయర్లను నివారించండి ఎమల్సిఫైయర్లను అనేక ఆహార పదార్థాలలో ఉపయోగిస్తారు. స్వీట్లు, సలాడ్లు, ప్రాసెస్ చేసిన మాంసాలు మొదలైనవి. తక్కువ కొవ్వు పెరుగు, ప్రోటీన్ ఉత్పత్తులు వంటివి కూడా ఎమల్సిఫైయర్లుగా మారుతాయి. ఎమల్సిఫైయర్ల హాని గురించి వైద్యులు హెచ్చరిస్తున్నప్పటికీ, యుఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ వాటిని సురక్షితంగా భావిస్తుంది. 2025లో యుఎస్‌లో 50,000 మందికి పైగా ప్రజలు పెద్దప్రేగు క్యాన్సర్‌తో చనిపోయే అవకాశం ఉందని వైద్యులు అంటున్నారు. అందువల్ల, ఎమల్సిఫైయర్‌లను కలిగి ఉన్న ఆహార పదార్థాలను తినకపోవడమే మంచిదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# మెదడు వాపు ఉన్నప్పుడు.. శరీరం ఈ 6 సంకేతాలను ఇస్తుంది..


అలసటగా, తల తిరుగుతున్నట్లు అనిపిస్తుందా లేదా జ్ఞాపకశక్తి సరిగా లేదని అనిపిస్తుందా? ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకండి. ఇది మెదడు నరాలలో వాపుకు సంకేతం కావచ్చు. మెదడు నరాలలో వాపును మెదడువాపు అంటారు. సాధారణంగా వైరల్ ఇన్ఫెక్షన్ ద్వారా మెదడులో వాపు లేదా మంట ఏర్పడుతుంది. అయితే, మెదడు వాపు ఉన్నప్పుడు శరీరం ఈ 6 సంకేతాలను ఇస్తుందని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. తరచుగా తలతిరుగుతూ ఉండటం:నడుస్తున్నప్పుడు అకస్మాత్తుగా తడబడటం సాధారణ బలహీనత కాదు. ఇది మెదడు నరాలలో వాపుకు సంకేతం కావచ్చు.నిరంతర అలసట, నీరసం:ప్రతిరోజూ తగినంత నిద్రపోయిన తర్వాత కూడా ఎక్కువగా అలసిపోవడం, నీరసంగా అనిపించడం లాగా ఉంటే నిర్లక్ష్యంగా ఉండకండి. మీ మెదడులోని నరాలలో వాపు ఉండవచ్చు.జ్ఞాపకశక్తి బలహీనత:మీరు పదే పదే కొన్ని విషయాలను గుర్తుంచుకోలేకపోతే, జ్ఞాపకశక్తి బలహీనతగా ఉందని అనిపిస్తే మీరు వైద్యుడిని సంప్రదించడం మంచిది.మానసిక స్థితిలో మార్పులు, చిరాకు:ఉన్నట్టుండి కోపం , చిరాకుగా అనిపించే లక్షణాలను నిర్లక్ష్యం చేయకండి. మెదడు వాపు మీ మానసిక



ఆరోగ్యాన్ని ప్రభావితం చేసిందని అర్థం.తలలో బరువుగా ఉండటం:మీకు ప్రతి రోజు ఉదయం తలలో బరువుగా అనిపిస్తే అది మైగ్రేన్ లేదా సైనస్ కావచ్చు.మూర్ఛలు:శరీరంలో వణుకు లేదా అకస్మాత్తుగా నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించండి. ఇది మెదడు వాపుకు తీవ్రమైన దశ కావచ్చు.

# వేడి ఆహారం తిన్న వెంటనే చల్లటి నీరు తాగుతున్నారా.. ఈ నష్టాలు తెలుసుకోండి..!

చాలా మంది వేడి ఆహారం తిన్న వెంటనే చల్లటి నీరు తాగుతారు. అయితే, ఇలా తాగడం మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు. ఇది ఆరోగ్యానికి హానికరమంటున్నారు.వేడి నుండి ఉపశమనం పొందడానికి చాలా మంది చల్లటి నీరు ఎక్కువగా తాగుతారు. అలాగే, వేడి ఆహారం తిన్న వెంటనే కూడా చల్లటి నీరు తీసుకుంటారు. అయితే, ఇలా తాగడం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు. ఇది ఆరోగ్యానికి హానికరమంటున్నారు. వేడి ఆహారం తిన్న వెంటనే చల్లటి నీరు తాగితే ఈ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని చెబుతున్నారు.జీర్ణవ్యవస్థపై ప్రభావం ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, చల్లటి నీరు శరీర జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తుంది. ఆహారాన్ని జీర్ణం చేయడానికి జీర్ణవ్యవస్థలో ఎంజైమ్‌లు, గ్యాస్ట్రిక్ రసాలు చురుకుగా పనిచేస్తాయి. మనం చాలా చల్లటి నీరు తాగినప్పుడు శరీర అంతర్గత ఉష్ణోగ్రత అకస్మాత్తుగా పడిపోతుంది. ఇది జీర్ణ ప్రక్రియను నెమ్మదిస్తుంది. అయితే, ప్రతి వ్యక్తి శరీరం భిన్నంగా ఉంటుంది, కాబట్టి దాని ప్రభావం కూడా భిన్నంగా ఉంటుంది.గొంతు నొప్పి సాధారణ శరీర ఉష్ణోగ్రత దాదాపు 37 డిగ్రీల సెల్సియస్. మీరు వేడి ఆహారం తిన్న వెంటనే చల్లని నీరు తీసుకుంటే అది శరీర ఉష్ణోగ్రతను ప్రభావితం చేస్తుంది. దీని కారణంగా, గొంతు నొప్పి, కఫం వంటి సమస్యలను ఎదుర్కోవచ్చు.రోగనిరోధక వ్యవస్థ బలహీనపడటం చల్లటి నీరు ఎక్కువగా తాగడం వల్ల శరీర సహజ ఉష్ణోగ్రత వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. చల్లటి నీటి వల్ల రక్త నాళాలు కుంచించుకుపోవడం ప్రారంభమవుతుంది. ఇది శరీరంలో రక్త ప్రవాహాన్ని నెమ్మదిస్తుంది.బరువు పెరగవచ్చు చల్లటి నీరు జీర్ణ ఎంజైమ్‌ల ప్రక్రియను నెమ్మదిస్తుంది. ఈ జీర్ణ సమస్య కారణంగా, శరీర జీవక్రియ ప్రభావితమవుతుంది. అటువంటి పరిస్థితిలో బరువు పెరిగే ప్రమాదం ఉంది.జాగ్రత్త శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నప్పుడు వేడి ఆహారంతో పాటు, చల్లటి నీరు తాగడం పట్ల జాగ్రత్తగా ఉండాలి. వ్యాయామం చేసిన వెంటనే రిఫ్రిజిరేటెడ్ నీరు తాగడం హానికరం. వ్యాయామం తర్వాత, శరీరం వేడిగా మారుతుంది. అకస్మాత్తుగా చల్లటి నీరు తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత షాక్‌కు గురవుతుంది. కండరాల దృఢత్వం, అలసట పెరగవచ్చు. కాబట్టి, ఆహారం తిన్న వెంటనే నీరు తాగకండి. అరగంట తర్వాత నీరు తాగడం మంచిది.




# రాజా సాబ్ రిలీజ్ డేట్ ఫిక్స్.. అంచనాలు పెంచేసిన మారుతి



ప్యాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న అప్డేట్ ఒకటి ఇవాళ వచ్చేసింది. అదేంటో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ది రాజా సాబ్ రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమా ఎప్పుడు థియేటర్లలోకి వస్తుందో చిత్ర నిర్మాతలు ఓ కొత్త పోస్టర్ ద్వారా తెలిపారు. రాజా సాబ్ అప్డేట్ కోసం ఫ్యాన్స్ ఎంతో కాలంగా వెయిట్ చేస్తున్న సంగతి తెలిసిందే. అప్పుడెప్పుడో సినిమా నుంచి ఫస్ట్ లుక్, గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఆ తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు రాజా సాబ్ మేకర్స్ అప్డేట్ ను ఇచ్చారు. జూన్ 16వ తేదీన రాజా సాబ్ టీజర్ రిలీజ్ కానుంది. జూన్ 16న టీజర్ ను రిలీజ్ చేసి, డిసెంబర్ 5న రాజా సాబ్ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్టు చిత్ర యూనిట్ ఓ కొత్త పోస్టర్ ను రిలీజ్ చేసింది.సినిమా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేస్తూ రాజా సాబ్ డైరెక్టర్ మారుతి ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. మీ అందరికీ మాటిచ్చినట్టే మీరు కోరుకున్నట్టు ప్రభాస్ ను బిగ్ స్క్రీన్ పై చూస్తారు. ఆ రోజు ఫ్యాన్స్ కు పండగే. ఫ్యాన్స్ లో జోష్ ను నింపేందుకు మరిన్ని అప్డేట్స్ రానున్నాయనే క్యాప్షన్ తో మారుతి ఈ పోస్ట్ ను చేశాడు. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ చేస్తున్న మొదటి సినిమా ఇది. ఇప్పటికే తమన్ రాజా సాబ్ లో నాలుగు సాంగ్స్ ను పూర్తి చేయగా, ఆ పాటలన్నీ వైవిధ్యమైన థీమ్స్ తో డిజైన్ చేసినట్టు మారుతి తెలిపాడు. ఆ నాలుగు పాటల్లో మెలోడీస్ తో పాటూ మాస్ తో డ్యాన్స్ చేయించే సాంగ్ కూడా ఉందని చెప్పడంతో రాజా సాబ్ పై ఒక్కసారిగా అంచనాలు తారాస్థాయికి చేరాయి. హార్రర్ కామెడీ నేపథ్యంలో ప్రభాస్ మొదటిసారి చేస్తున్న సినిమా కావడంతో అందరి దృష్టి రాజా సాబ్ పైనే ఉంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లు గా నటిస్తున్న ఈ సినిమాకు పీపుల్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది.



# తెలుసు కదా... టిల్లు మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్ పక్కా..!

సిద్దు జొన్నలగడ్డ బ్యాక్ టు బ్యాక్ డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ సినిమాలతో సక్సెస్‌ను సొంతం చేసుకున్నాడు. కానీ ఇటీవల వచ్చిన జాక్ సినిమా బాక్సాఫీస్ వద్ద తీవ్రంగా నిరాశ పరిచింది. సిద్దు జొన్నలగడ్డ నుంచి అభిమానులు ఆశిస్తున్న మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్ ఆ సినిమాలో లేదు కనుకే ఫెయిల్ అయింది అని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. టిల్లు తరహా పాత్ర కోసం సిద్దు అభిమానులు వెయిట్ చేస్తున్నారు. త్వరలోనే సిద్దు నుంచి రాబోతున్న 'తెలుసు కదా' సినిమా ఆ తరహా జోనర్ ఎంటర్ టైన్మెంట్‌ను అందించబోతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల వచ్చిన టీజర్, పోస్టర్, ప్రమోషన్ వీడియో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సిద్దు నుంచి రాబోతున్న 'తెలుసు కదా' పై అంచనాలు భారీగా ఉన్నాయి. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో రూపొందుతున్న 'తెలుసు కదా' సినిమాకు నీరజ కోన దర్శకత్వం వహిస్తోంది. చాలా కాలంగా ఈ సినిమా షూటింగ్ దశలోనే ఉంది. కాస్ట్యూమ్ డిజైనర్‌గా సుదీర్ఘ కాలంగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న నీరజ కోన ప్రస్తుతం తెలుసు కదా సినిమాతో దర్శకురాలిగా ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అయింది. తెలుసు కదా సినిమాలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నాలు హీరోయిన్స్‌గా నటించారు. ఇద్దరి మధ్య నలిగిపోయే పాత్రలో సిద్దు కనిపించబోతున్నాడు. ఇటీవల వచ్చిన సినిమా రిలీజ్ వీడియో లో సిద్దు జొన్నలగడ్డ, రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి మధ్య సాగిన ఆసక్తికర సన్నివేశాల కారణంగా సినిమా ఏంటి... సినిమా కథాంశం ఏంటి అనేది క్లారిటీ వచ్చింది. సినిమాలో ట్రైయాంగిల్ లవ్ స్టోరీ ఉండబోతుందని ఇప్పటికే క్లారిటీ వచ్చింది. ప్రస్తుతం ఇలాంటి యూత్ ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌కి మంచి డిమాండ్ ఉంది. అందుకే నీరజ కోన ఈ సబ్జెక్ట్‌ను ఎంపిక చేసుకున్నారని తెలుస్తోంది. సిద్దు జొన్నలగడ్డ లుక్‌తో పాటు ఇతర అన్ని విషయాలు కూడా 'తెలుసు కదా' సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. కన్నడ బ్యూటీ శ్రీనిధి శెట్టి హిట్ 3 సినిమాలో నానికి జోడీగా నటించి హిట్‌ను సొంతం చేసుకుంది. కేజీఎఫ్ తర్వాత చాలా గ్యాప్ తీసుకున్న ఈ అమ్మడు హిట్ 3 తో ఆకట్టుకుంది. త్వరలోనే తెలుసు కదా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. ఆ సినిమాతో మరో విజయాన్ని సొంతం చేసుకుంటుందా అనేది చూడాలి. మేకర్స్ జాగ్రత్త పడ్డట్టే ఉన్నారు సిద్దు జొన్నలగడ్డ గత చిత్రం జాక్ తీవ్రంగా నిరాశ పరచిన నేపథ్యంలో అన్ని విషయాల పట్ల అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా షూటింగ్ పూర్తి అయింది కనుక పోస్ట్ ప్రొడక్షన్ వర్క్, ఎడిటింగ్ విషయాల పట్ల సిద్దు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు అంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. అక్టోబర్ 17న ఈ సినిమాను భారీ ఎత్తున విడుదల చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీలో ఉన్న యూత్ ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ కథల జోరులో ఈ సినిమా ఎంత వరకు సక్సెస్ అవుతుంది అనే అనుమానం లేదని, కచ్చితంగా పైసా వసూల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉంటుంది అనే విశ్వాసం ను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. టిల్లు మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను ఈ సినిమాలో కావాల్సినంత అందించే అవకాశాలు ఉన్నాయి, తద్వారా సిద్దు కు మరో విజయం పక్కా అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



# కుబేర: దేవి హై వోల్టేజ్ బీట్స్ లో 'అనగనగా కథ'




శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న 'కుబేర' సినిమా విడుదల విషయంలో కాస్త ఆలస్యంగా వస్తున్నప్పటికీ పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేస్తోంది. లీడర్ తరువాత మళ్ళీ అలాంటి ఫీల్ కలిగిస్తోన్న కమ్ముల తప్పకుండా కమర్షియల్ బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తాడని ఓ వర్గం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఇక ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సోషల్ థ్రిల్లర్, సమాజంలోని ఆర్థిక అసమానతలు, అధికార ఆకాంక్షల చుట్టూ తిరుగుతుందని తెలుస్తోంది. జిమ్ సర్భ్, దలీప్ తాహిల్ కీలక పాత్రల్లో కనిపించనున్న ఈ సినిమాలో తొలిసారి నాగార్జున, ధనుష్ కలిసి నటిస్తుండటంతో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఏషియన్ సునీల్ నారంగ్, పుష్కర్ రామ్మోహన్ రావు నిర్మాణంలో ఈ సినిమా జూన్ 20న విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టీజర్, 'పోయిరా మామా' సాంగ్‌తో అభిమానులను ఆకర్షించింది. ధనుష్ ఒక బిచ్చగాడి పాత్రలో, నాగార్జున ఒక ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్‌గా, రష్మిక మిడిల్ క్లాస్ అమ్మాయిగా కనిపించనున్నట్లు టీజర్ హైలెట్ చేసింది. సినిమా సమాజంలో అంతరాలు, ఆర్థిక వ్యవస్థపై ఆలోచింపజేసే కథనంతో రూపొందుతోందని తెలుస్తోంది. ఇప్పుడు ఈ సినిమా నుంచి రెండో సింగిల్ 'అనగనగా కథ' విడుదలై, అందరినీ ఆకట్టుకుంటోంది.' దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించిన 'అనగనగా కథ' సాంగ్, రాక్ బీట్స్‌తో సమాజ సత్యాలను తెరపైకి తెచ్చింది. హైడ్ కార్తీ, కరీముల్లా ఆలపించిన ఈ పాట, ధని పేద అంతరాలను, అణచివేతను గురించి ఆలోచింపజేసేలా ఉంది. ఆస్కార్ విజేత చంద్రబోస్ రాసిన సాహిత్యం అత్యంత అర్థవంతంగా, సినిమా కథను ప్రతిబింబించేలా ఉంది. ఈ పాట సమాజంలోని ఆర్థిక వ్యత్యాసాలను, అణగారిన వర్గాల బాధలను తీవ్రంగా చూపిస్తూ, ఆలోచనలో ముంచెత్తింది. లిరికల్ వీడియోలో ఉపయోగించిన ఫోటోల్లో నాగార్జున, ధనుష్ కెమిస్ట్రీ స్పష్టంగా కనిపిస్తోంది. ఇంకా పాత్రల వివరాలు స్పష్టంగా తెలియకపోయినా, వీరిద్దరి పాత్రల తీవ్రత అభిమానులను ఆకర్షిస్తోంది.

# మరో చిన్న సినిమా పెద్ద విజయం

ఒకప్పుడు పెద్ద సినిమాలు మాత్రమే భారీ విజయాలను సొంతం చేసుకుంటూ ఉండేవి. వందల కోట్ల బడ్జెట్‌తో రూపొందిన సినిమాలు మాత్రమే ఆ స్థాయి వసూళ్లు సాధిస్తాయి అనే అభిప్రాయం ఉంది. కానీ చిన్న బడ్జెట్ సినిమాలు సైతం వందల కోట్ల వసూళ్లు దక్కించుకుంటున్న దాఖలాలు ఉన్నాయి. తెలుగు భాషలో గత ఏడాది వచ్చిన రెండు చిన్న సినిమాలు దాదాపు వంద కోట్లు, అంతకు మించి వసూళ్లు సాధించిన విషయం తెల్సిందే. కేవలం తెలుగు భాషలోనే కాకుండా మలయాళ, తమిళ్ భాషల నుంచి వచ్చిన సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలను సొంతం చేసుకుంటున్నాయి. తాజాగా 'మామన్' సినిమా తమిళ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తుంది. కోలీవుడ్‌లో సూరి హీరోగా ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా ప్రశాంత్ పాండిరాజ్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో రాజ్ కిరణ్, ?వాసిక, బాల శరవణన్, బాబా భాస్కర్, విజి చంద్రశేఖర్, నిఖిలా శంకర్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. రూ.10 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా మొదటి రెండు వారాలు పూర్తి అయ్యేప్పటికి దాదాపుగా రూ.50 కోట్ల వసూళ్లు సాధించింది. కేవలం తమిళ బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా సాధించిన వసూళ్లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇదే సినిమా వేరే భాషల్లోనూ విడుదల చేసి ఉంటే కచ్చితంగా మరింత భారీ వసూళ్లు నమోదు అయ్యేవి అని, వంద కోట్ల క్లబ్‌లోనూ ఈ సినిమా చేరి ఉండేది అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.సూరి గత చిత్రాలు విడుదలై పార్ట్ 1, విడుదలై పార్ట్ 2 , గరుడన్ సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు మరో సినిమా తో సూరి విజయాన్ని సొంతం చేసుకున్నాడు. మామన్ సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్‌ను చక్కగా చూపించడంతో పాటు, అన్ని విధాలుగా డ్రామాను పండించడంలో సక్సెస్ అయ్యారు. ఆకట్టుకునే కథ, కథనంతో సినిమాను తీసి, దానికి తగ్గట్లుగా మంచి నటీనటులను ఎంపిక చేసుకుంటే కచ్చితంగా సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే విషయం నిరూపితం అయ్యింది. మామన్ సినిమా తమిళ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో మరిన్ని సినిమాలు వచ్చే అవకాశం ఉంది. ఇటీవల చిన్న చిత్రంగా వచ్చిన 'టూరిస్ట్ ఫ్యామిలీ' సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. రూ.50 కోట్లకు పైగా వసూళ్లు చేసిన టూరిస్ట్ ఫ్యామిలీ సినిమా గురించి ఇంకా మాట్లాడుకుంటూ ఉండగానే మరో వైపు మామన్ సినిమా వచ్చింది. ఈ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో కాన్సెప్ట్ ఓరియంటెడ్ సినిమాలకు ఉన్న స్టామినా ఏంటో అర్థం చేసుకోవచ్చు. పెద్దగా స్టార్ కాస్ట్ లేకున్నా వందల కోట్ల వసూళ్లు సాధిస్తున్న సినిమాలు ఈ మధ్య తరచూ వస్తున్నాయి. మమాన్ సినిమా హిట్ టాక్ నేపథ్యంలో తెలుగు ఓటీటీ స్ట్రీమింగ్ కోసం అంతా వెయిట్ చేస్తున్నారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**